జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 120 | హైదరాబాద్, జులై 14 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ప్రపంచం చూపు భారత్ వైపు..

## మూడు మాడ్యూల్స్‌లో చంద్రయాన్-3 ప్రయోగం..






భారత్ ఒక్కటే కాదు చంద్రయాన్ 3 ప్రయోగం కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. ఇస్రో సక్సెస్ రేటుకు తోడు భారతీయ శాస్త్రవేత్తల పరిజ్ఞానం.. అంతరిక్ష ప్రయోగాల్లో ఇప్పటికే తిరుగులేని శక్తిగా మార్చింది. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను మోసుకెళ్లే చంద్రయాన్ 3 ఎలా ఉండబోతోంది. LVM-3 హెవీ లిఫ్ట్ లాంచ్ వెహికల్‌పై నింగికెగరనున్న చంద్రయాన్ 3తో చంద్రుడి పుట్టుకకు సంబంధించి అనేక విషయాలు వెలుగుచూడనున్నాయి. చంద్రయాన్ సిరీస్‌లో ఇదో మూడో ప్రయోగం. LVM 3-ఎం4 భారీ వాహకనౌక ద్వారా ఈ ప్రయోగం చేపడుతున్నారు. ఈ ఉపగ్రహాన్ని ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్‌తో అనుసంధానించారు. సుమారు 36, 500కిమీల గరిష్ట దూరంలోకి వెళ్తూ, చంద్రుని నుంచి వంద కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి ఇది చేరుకుంటుంది.

**మూడు మాడ్యూల్స్‌లో చంద్రయాన్-3**

ప్రయోగంలో ఉన్న మూడు మాడ్యూల్స్.. మూడు రకాలుగా పనిచేస్తుంది.

ప్రొపల్షన్ మాడ్యూల్: రాకెట్‌ను నింగిలోకి తీసుకుపోయే మాడ్యూల్ ఇది. ఈ మాడ్యూల్.. రాకెట్‌ను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి వేరవుతుంది. (మిగతా 5లో..)

# పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి నిరాకరణ..!

## ఇదేం అన్యాయమంటూ కేంద్రానికి కేటీఆర్ బహిరంగ లేఖ..!



బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఐటీ పరిశ్రమల మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బహిరంగ లేఖ రాశారు. రెండోదశ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల జారీ ప్రక్రియ వాయిదాపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష లేఖలో ఎండగట్టడంతో పాటు అన్యాయాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై, ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయంలో కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించారు. కరువు పీడిత ప్రాంతాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆశాకిరణంలాంటిదని పేర్కొన్నారు. 12.5 లక్షల ఎకరాలకుపైగా భూమికి నీటిని అందించడంతో పాటు అనేక గ్రామాలకు, హైదరాబాద్ నగరం, పరిశ్రమల తాగునీటి అవసరాలను తీర్చడం పథకం ఉద్దేశమన్నారు. ప్రాజెక్టుకు జీవితాలను మార్చే సామర్థ్యం ఉందన్నారు.

అనుమతుల విషయంలో అడ్డంకులు సృష్టిస్తున్నరు..

గతంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలు నీటి కొరతతో ఇబ్బందులు పడ్డాయని తెలిపారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలను ఎదుర్కొందని గుర్తు చేశారు. సాగునీరు లేక మహబూబ్‌నగర్‌లో వలస వెళ్లారన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత వ్యవసాయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టిందన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణలోని ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, ఎలాంటి మద్దతు, నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. (మిగతా 2లో..)



## నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ వాయిదా

న్యూఢిల్లీ: 2019 బ్యాచ్ ఎంబీబీఎస్ ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించాల్సిన నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ ను వాయిదా వేస్తున్నట్టు నేషనల్ మెడికల్ కమిషన్ గురువారం వెల్లడించింది. అయితే ఈ నెల 28న నిర్వహించాల్సిన మాక్ నెక్స్ట్ పరీక్ష నిర్వహణపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నెక్స్ట్‌ను వాయిదా వేస్తున్నట్టు ఎన్ఎంసీ తెలిపింది. నెక్స్ట్ మార్గదర్శకాలను ఎన్ఎంసీ ఇటీవలే విడుదల చేసింది. ఏటా రెండు దశల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. పీజీ వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు, దేశంలో వైద్యుడిగా ప్రాక్టీస్ చేసుకునేందుకు నెక్స్ట్ ఉత్తీర్ణత తప్పనిసరి. విదేశాలకు చెందిన మెడికల్ గ్రాడ్యుయేట్లు భారత్‌లో ప్రాక్టీస్ చేసుకోవాలన్నా నెక్స్ట్‌లో ఉత్తీర్ణత కావాల్సిందే.

# బిఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి ఫైర్

## ఉచిత పేటేంట్ మాది... కమీషన్ల పేటేంట్ మీది...



హైదరాబాద్: 24 గంటల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటేంట్ అని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు.. అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉచిత విద్యుత్‌పై తాను చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నేతల వక్రీకరించారని అన్నారు.. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మా ట్లాడుతూ.. 2004, 2009 లో ఉచిత విద్యుత్ నినాదంతోనే వైఎస్ రాజశేఖర రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని వివరిస్తూ, వైఎస్ అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ పైనే చేశారని గుర్తు చేశారు..తాజా ఘటనలో ఐటీ మంత్రి కేటీఆర్ తనకున్న ఐటీ నైపుణ్యంతో తాను వేర్వేరుగా మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి తప్పుదారి పట్టించారన్నారు . ఉచిత విద్యుత్‌పై ప్రభుత్వ పెద్దలతో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అంటూ బషీర్‌బాగ్ కాల్పుల ఘటన జరిగినప్పుడు కేసీఆర్ తెలుగుదేశం పార్టీలో ఉన్నారని గుర్తు చేశారు.ఉచిత విద్యుత్ ఇవ్వడం కుదరదు అని ఆనాడు కేసీఆర్ తెదేపా ప్రభుత్వంతో చెప్పించారంటూ ఆరోపించారు. . సాగుకు 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,. ఉచిత విద్యుత్‌తో పాటు రాయితీపై ఎన్నో వ్యవసాయ పనిముట్లు ఇచ్చిందన్నారు. రాష్ట్రవిభజన తర్వాత విద్యుత్ విషయంలో నష్టం జరగకుండా కాంగ్రెస్ అధిష్ఠానం జాగ్రత్తలు తీసుకుందన్నారు. . వినియోగం ఆధారంగా తెలంగాణకే ఎక్కువ విద్యుత్ వచ్చేలా సోనియాగాంధీ చర్యలు తీసుకున్నారన్నారు.. ఆమె కారణంగానే తెలంగాణకు 53శాతం, ఏపీకి 47 శాతం విద్యుత్ కేటాయించారన్నారు.. అందుకోసం అప్పటి కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు కృషి చేశారు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదే అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.. కేంద్రం కారు చౌకగా విద్యుత్ ఇస్తానన్నా కెసిఆర్ కమిషన్ ల కోసమే అవసరం లేకపోయినా యాదాద్రి ,భద్రాద్రి పవర్ ప్లాంట్ లను నిర్మించారని ఆరోపించారు.. తాను రైతునని, పొలంలో తనతో పాటు పని చేయగలరా అంటూ కెటిఆర్ కి సవాల్ విసిరారు..

# భద్రత ఉంటే సరిపోదు..

## యూపీలో అతీక్‌కు జరిగినట్టే మీకూ జరుగుతుంది.. ఓవైసీ బ్రదర్స్‌కు వార్నింగ్..



హైదరాబాద్ :ఓల్డ్ సిటీ రాజకీయాల్లో సెన్సేషనల్ సీన్ తెరపైకి వచ్చింది. అసదుద్దీన్, అక్బరుద్దీన్ ఓవైసీ బ్రదర్స్‌కు సోషల్ మీడియాలో బెదిరింపులు రావడం ఇప్పుడు కలకలం రేపింది. ఎంఐఎం నేతలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సామాజిక కార్యకర్త సయ్యద్ సలీం సోషల్ మీడియాలో వార్నింగ్ ఇచ్చారు. అధికారం శాశ్వతం కాదని, ప్రధాని మోదీ, అమిత్ షాను అడిగి భద్రత తెప్పించుకున్నంత మాత్రాన సరిపోదని, యూపీలో అతీక్ అహ్మద్‌కు జరిగినట్టే జరుగుతుందంటూ హెచ్చరికలు చేశారు. ఇందిరాగాంధీనే భద్రతా సిబ్బంది కాపాడుకోలేకపోయారని, ఎప్పుడు ఏదైనా జరగొచ్చంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. సలీం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.ఈ మధ్య కాలంలోనే అక్బరుద్దీన్ ఓవైసీ కూడా సంచలన కామెంట్స్ చేశారు. (మిగతా 2లో..)

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

# దుమారం రేపుతున్న మంత్రి బొత్స వ్యాఖ్యలు..

## ఏపీ రాజధాని చెప్పలేని పరిస్థితి ఉందన్న మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: తెలంగాణ విద్యావ్యవస్థపై ఏపీ మంత్రి బొత్స చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్ నేతలు బొత్సపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఆయన వ్యాఖ్యలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. మంత్రి బొత్స పరీక్షలు చూసి రాసి పాసయ్యారని అందుకే అలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఏపీ విద్యార్థులు తెలంగాణలోనే చదువుకుంటామని కోర్టుకు కూడా వెళ్లిన విషయాన్ని మంత్రి బొత్సకు గుర్తుచేశారు శ్రీనివాస్ గౌడ్. ఏపీ రాజధాని అని పరీక్షల్లో అడిగితే దానికి సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని విమర్శించారు.తెలంగాణ రాకముందు వారి హయంలో ఏపీపీఎస్సీలో స్కాములు జరిగుతుండేవని.. ఇప్పుడు కూడా అలానే అనుకుంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు బదిలీల కోసం కూడా సూట్‌కేసులు పట్టుకొని లాడ్జిల్లో ఉండేవారని ఆరోపించారు. అలాగే మా దగ్గర వోక్స్ వ్యాగన్ స్కాములు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఏపీలో ఆలయాల వద్ద వివక్ష ఉందని విమర్శించారు. అన్ని విషయాలు చర్చించేందుకు సిద్ధమా అంటూ బొత్సకు సవాలు చేశారు.

# బహుళత్వానికి యూసీసీతో ముప్పు: స్టాలిన్



చెన్నై: ఉమ్మడి పౌరస్మృతిని (యూసీసీ) అమలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దేశ బహుళ సాంస్కృతిక నిర్మాణానికి పెనుముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ లౌకిక దేశమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 మైనార్టీల హక్కులకు రక్షణ కల్పిస్తున్నదని చెప్పారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, వ్యవహారాలు, ఉనికిపై యూసీసీ తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. దేశంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక అంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా యూసీసీ అమలుకు యత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మతాల మధ్య విభజనకు, సామాజిక అలజడులకు ఇది కారణమవుతుందని చెప్పారు. వివిధ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులు వేర్వేరుగా ఉంటాయని, అందరినీ ఒకేగాటిన కడుతూ యూసీసీ అమలుచేయడం సరికాదన్నారు. ఈ మేరకు లా కమిషన్ చైర్‌పర్సన్‌కు ఆయన గురువారం లేఖ రాశారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



చేవెళ్ల జూలై 13, (ప్రజాపాలన):చేవెళ్ల మండల తంగడపల్లి గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష సత్తయ్య మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మైసమ్మ పోచమ్మ తల్లి అని సర్పంచ్ కొనింటి ఇందిరా లక్ష్మణ్ అన్నారు. డప్పులు వాయిద్యాల నడుమ పోతురాజుల విన్యాసాలతో 100 మందికి పైగా మహిళలు బోనాలు ఊరంతా భారీగా ఊరేగించి పోచమ్మ మైసమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆషాఢంలో అమ్మవారు పుట్టింటికి వస్తారనే నమ్మకంతో తమ కూతురే ఇంటికి వచ్చిందని భావించి అమ్మవార్లకు ప్రేమతో బోనం సమర్పిస్తారని అన్నారు. ఆషాఢం అంటేనే వానల కాలం కాబట్టి ఈ కాలంలో ఏవేవో రోగాలు వస్తుంటాయన్నారు. అవన్నీ రాకుండా మా పిల్లల్ని సల్లంగా సూడు తల్లీ అని అమ్మవారిని కోరేందుకే ఈ బోనం సమర్పిచడం జరుగుతుందని తెలిపారు. బోనం మట్టి కుండకు చుట్టూ పసుపు పూసి, వేపాకులు కట్టడం వల్ల బ్యాక్టీరియా, వైరస్ లు నాశనమై మనం ఆరోగ్యంగా ఉంటామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివసత్తులు వార్డ్ మెంబర్లు , వివిధ సంఘాల నాయకుల, పార్టీ నాయకులు పాల్గొన్నారు..తదితరులు

## డంపింగ్ యార్డ్ ను తరలించాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్**



మంచిర్యాల టౌన్, జూలై 13, ప్రజాపాలన: డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని అండాలమ్మ కాలనీ అనుకోని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల పక్కనే స్థానిక మున్సిపాలిటీ అధికారులు డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలంటే మీకు పట్టింపు లేదా ఇండ్లల్లో డంపింగ్ యార్డ్ వలనచెడు కాలుష్యంతో దుర్వాసనతో చుట్టూ నివాసం ఉంటున్న ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించాలి. లేకుంటే ప్రజలను ఐక్యం చేసి మంచిర్యాల పురపాలక, జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి రాజేశ్వరి దుంపల రంజిత్ కుమార్ కే. ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా జూలై13 (ప్రజాపాలన, ప్రతినిధి) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి అన్నారు. జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగాదీక్షలకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడములో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మికులు రూ 8,500 వేల వేతనంతో అధిక పని చేస్తున్నారని, వారి కుటుంబ పోషణ భారంగా ఉందన్నారు. కనీస వేతనం రూ 19,500 వేలు చెల్లించాలని, అలాగే మల్టీపర్పస్ నుండి పర్మినెంట్ చేయాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, జీవో 51ని రద్దు చేయాలని అన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమ్మెలో దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు దయాకర్ పాటిల్ పాల్గొన్నారు.

## టీఎస్ పీఎస్సీ కేసులో రాజకీయ నేతలు

హైదరాబావ్, జూలై 3,:టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులోమరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. కరీంనగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ భర్త అయిన మద్దెల శ్రీనివాస్, అతని కూతురు మద్దెల సాహితీని జులై 12న సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. డీఈ పోల రమేశ్ డీల్ కుదుర్చుకుని సాహితి పరీక్షలు రాసినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఈ విషయాన్ని తెలుసుకున్న అధికారులు రంగంలోకి దిగి వెంటనే వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు, పేపర్ లీకేజీ కేసులో ఎ-50 ముద్దాయిగా ఉన్న రమేష్ నుంచి ఏఈఈ ఎగ్జామ్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఆరుగురిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి నుంచి రమేష్ అకౌంట్‌కి జరిగిన ఆన్‌లైన్ లావాదేవీల ఆధారంగా అధికారులు ఈ వ్యవహారాన్ని కూపీ లాగారు. ఇక బుధవారం జరిగిన మద్దెల శ్రీనివాస్, అతని కూతురు సాహితీ అరెస్ట్‌తో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 80 కి చేరింది. అలాగే ఈ వ్యవహారంలోమరిన్ని అరెస్టులుండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## షాబాద్ మండల కేంద్రంలోని చౌరస్తాలో కేటీఆర్ ఆదేశాల మేరకు జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం







ప్రజాపాలన ప్రతినిధి షాబాద్ తెలంగాణ పి సి సి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అమెరికాలో ఉండి తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్యం 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం భాగా లేదు అని, రోజుకు 3 గంటలు ఇస్తే సరిపోతుంది అని అనడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ షాబాద్ మండల కేంద్రంలోని చౌరస్తాలో అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధ0 చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను చిన్న చూపు చూస్తూ 24 గంటల ఉచిత కరెంట్ బాగా లేదు అని,3 గంటలు ఇస్తే చాలు అని, ధరణి ని రద్దు చేస్తాము ఆని, రైతు బంధు , రైతు బీమా ఇవ్వము అని అనడం సరైన విధానము కాదు గతంలో కాంగ్రెస్ ప్రభుత్యం ఉన్నప్పుడు కేవలము 7 గంటలు ఇచ్చి ఉదయం 4 గంటలు, రాత్రి కి 3గంటలు నాణ్యత లేని లో ఓల్టేజ్ కరెంట్ ఇచ్చి రైతుల ఉసురు పోసుకున్నారు ఎరువులు, విత్తనాలు సరిగ్గా అందీయక రైతులకు అన్యాయ0 చేశారు రైతుల మరణాలకు కారణం అయ్యారు అని అన్నారు..ఇకనైనా రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి రాష్ట కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి తెలివి తక్కువగా మాట్లాడటం హీనమైన చర్య తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకీ తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు 70 సంవత్సరాలు పాలించి ప్రజలకు ఉత్తి బూడిదను మాత్రమే మిగిల్చారు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు మంచి జీవితం గడుపుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్ళు మండుతున్నాయి అని అన్నారు ప్రజలను నాశనం చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ధ్యేయంగా పెట్టుకుంటారు నాయకులు మాత్రం విలాసాలు లగ్జరీ జీవితాలు గడుపుకుంటూ ప్రజలను కేవలం బానిసలుగా పరిగణించే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అధికారంలోకి రావడం కష్టమన్నారు రేవంత్ రెడ్డి మరొక్కసారి అనుచితల వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చైర్మన్లు డైరెక్టర్లు అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజశ్యామల శత చండి, సౌర ,లక్ష్మీ సుదర్శన సాహిత అతిరుద్ర యాగం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :శ్రీ రాజశ్యామల ,శత చండి, సౌర ,లక్ష్మీ సుదర్శన సాహిత అతిరుద్ర యోగం 11వ రోజు వైభవంగా జరిగింది. రాష్ట్ర పశువర్ధక శాఖ తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం రోజు తాండూర్ ఎమ్మెల్యే స్వగృహం శాలలో పర్యటించారు. యోగా కార్యక్రమం విజయవంతం అయిందని అమ్మవారిలో మహిమతో ఆహుతి మంటలు అద్భుతం చెలరేగాయని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ని అభినందించారు. శ్రీకాకుళం కామాక్షి పీఠం వారు పూర్ణా ఆహుతి కార్యక్రమం వైభవంగా జరిగింది .మంటలు ఎక్కడుందో వచ్చాయి.మంటలు చెలరేగాయి.అమ్మవారు మంచి జరగాలని దీవించారు . ఈ సందర్భంగా తాండూర్ శాసనసభ్యులు రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగిస్తూ అమ్మవారు చూపడంతో పూర్ణాహుతి కార్యక్రమం విజయవంతం అయిందని ప్రజలు ఉండాలని తాండూర్ ప్రాంతం అభివృద్ధి చెందాలని తాండూర్ లోని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండి విజయవంతంగా పంటలు పండించాలని ఆయన కోరారు. అతిరుద్ర మహాయోగంలో 12645 జంటలు పాల్గొని యోగం కార్యక్రమాలను విజయవంతం చేశాయని యోగం కార్యక్రమం విజయవంతమైందని ప్రజలందరూ ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మికవేత్తలు ప్రసంగించారు . యోగ కార్యక్రమాలు చేయడం పురాణ కాలంలో రాజులు ఇలాంటి కార్యక్రమాలు చేసే వారని అలాంటి కార్యక్రమాలు రోహిత్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు కామాక్షి పీఠం చల్లని నీటితో స్నానం చేయించారు. తడి బట్టలతో స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో బుధవారం రోజు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ పర్యటించారు. ఈనెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు యోగాలు వైభవంగా జరిగాయి ప్రజలకు అన్నదాన కార్యక్రమం ప్రసాదం ఇతర తీపి పదార్థాలు అన్నదానం చేశారు. యోగాలలో ఏనుగును ప్రజలు పూజించారు ఏనుగు ఆ తో ఆశీర్వాదం తీసుకున్నారు. కొన్ని రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు తాండూర్ ప్రాంతం ఆధ్యాత్మిక చింతనలోకి వెళ్లిపోయింది. భగవంతుని పూజించడం ఈ విధంగా ఉ ంటుందా అని ప్రజలు చేసుకున్నారు. ప్రాంతంలో ఇంత పెద్దయోగం జరగడం ఇదే ప్రథమం ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు మిల్లి సెక్యూరిటీ ఎలాంటి అపాయం జరగకుండా నిరంతరం బందోబస్తు ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పాల్గొన్నారు.

## మోతె శోభన్ రెడ్డికి ఈసారైనా పోటీ చేసే అవకాశం కల్పించండి : ముఖ్యమంత్రికి తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం జరిగిన నాటి నుండి పార్టీ ని అంటిపెట్టుకుని వున్న తెలంగాణ అమర వీరుడు మోతె రాంరెడ్డి సోదరుడు మోతే శోభన్ రెడ్డి కి కనీసం ఈసారైనా టికెట్ కేటాయించాలని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ నాయకులు,ఆయన అభిమానులు ముఖ్యమంత్రి కెసిఆర్ కు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి 2001 లో ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ ప్రస్తుత (బిఆర్ఎస్) పార్టీలోనే కొనసాగుతున్న మోతె శోభన్ రెడ్డి కి అప్పటి నుండి నేటి వరకు శాసన సభ ఎన్నికలలో టికెట్ కేటాయించలేదన్నారు. ఉద్యమంలో సోదరులిద్దరు పాల్గొనగా మోతే రాం రెడ్డి సోదరుడు మోతే శోభన్ రెడ్డి నాటి నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ వెన్నంటే ఉంటూ ఎలాంటి పదవిని ఆశించకుండా కార్మిక, కర్షక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రజా శ్రేయస్సు కు పాటుపడుతున్న మోతే శోభన్ రెడ్డి కి కనీసం ఈసారైనా పోటీ చేసే అవకాశం ఇస్తే తామంతా ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ నాయకులు, మోతే శోభన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై13 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గురువారం తన సొంత గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాలలో సొంత ఖర్చులతో విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరెందర్ రెడ్డి,ఉప సర్పంచ్ వెంుగులయ్య,రవిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మంగరెడ్డి,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## కరెంటు పంచాయితీతో తలలు పట్టుకున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జూలై 13, :తెలంగాణలో కరెంట్ పంచాయితీ గట్టిగా నడుస్తోంది. విదేశాల్లో ఉన్న రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిన వేళ బీఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయితే కారు పార్టీ నేతల వ్యాఖ్యలను? తిప్పికొట్టడంలో హస్తం నేతలు దూకుడు ప్రదర్శించటం లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తానా మహాసభల్లో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ఉచిత పథకాలపై కొన్ని కామెంట్స్ చేశారు. ఇందులో భాగంగా... రైతుల కరెంట్ పై మాట్లాడారు. కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ... కేవలం 3 గంటలు ఇస్తే సరిపోతుందంటూ చెప్పుకొచ్చారు. ఇది కాస్త... తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త వేడిని సృష్టించింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు బీఆర్ఎస్ నేతలు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ... రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అంటూ ఆందోళనలు చేపట్టారుకర్ణాటక ఫలితాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. కీలక నేతలను తమవైపు తిప్పుకునే పనిలో పడింది. ఖమ్మం వేదికగా భారీ సభను తలపెట్టి విజయవంతం చేసింది. త్వరలోనే కొల్లాపూర్ వేదికగా ప్రియాంక గాంధీని సభను తలపెట్టి... మరిన్ని చేరికలను చేయాలని చూస్తోంది. డిసెంబర్ లో తమ ప్రభుత్వమే వస్తుందన్న ధీమాను కూడా కేడర్ లోకి తీసుకెళ్తున్నారు. అయితే ఓ దశలో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ వేస్తున్న అడుగులపై కన్నేసి ఉంచింది. పెద్దగా బీజేపీని పట్టించుకోకుండా.... హస్తం పార్టీపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టే పనిలో పడింది. చేరికల వ్యవహారాన్ని పరిశీలిస్తూనే.... రివర్స్ గా ఎలా కౌంటర్ ఇవ్వాలనే దిశగా ప్లాన్ చేస్తోంది. సరిగ్గా ఈ టైంలో రేవంత్ రెడ్డి కామెంట్స్ కాస్త సరికొత్త అస్త్రంగా దొరికినట్లు అయింది. తాము రైతులకు ఉచితంగా 24 కరెంట్ ఇస్తున్నామని... కాంగ్రెస్ వస్తే 3 గంటలే ఇస్తారని, అదే విషయాన్ని రేవంత్ రెడ్డి చెప్పారని ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో పడింది. రేవంత్ రెడ్డి అలా కామెంట్స్ చేసిన కొద్ది సమయం వ్యవధిలోనే... సోషల్ మీడియాలో వీడియోలను తెగ వైరల్ చేసింది బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆర్మీ. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగింది. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చింది. మంగళవారం పలు నిరసన కార్యక్రమాలు చేపట్టగా... ఇవాళ కూడా అదే పని మీద ఉన్నారు. రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. 'కేసీఆర్ నినాదం.. మూడు పంటలు. కాంగ్రెస్ విధానం.. మూడు గంటలు. బీజేపీ విధానం.. మతం పేరిట మంటలు. మూడు పంటలు కావాలా? మూడు గంటలు కావాలా? మతం పేరిట మంటలు కావాలా? అనేది రైతులు తేల్చుకోవాలి. తెలంగాణ రైతులు తేల్చుకోవాల్సిన తరుణమిది” అంటూ కేటీఆర్ ఓ ట్వీట్ ను కూడా వదిలారు. పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ సీరియస్ గా కార్నర్ చేస్తుంటే.... టీ కాంగ్రెస్ లోని కీలక నేతలు పెద్దగా స్పందించని పరిస్థితి కనిపిస్తోంది. ఎంపీ వెంకట్ రెడ్డి స్పందిస్తూ... రేవంత్ రెడ్డి అలా ఎందుకు మాట్లాడారో తెలియదని...అమెరికా నుంచి వచ్చాక వివరాలు తెలుసుకుంటానని చెబుతూనే.... ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ నినాదమని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ను విమర్శిస్తూనే.... రేవంత్ రెడ్డి కంటే తానే సీనియర్ అని, స్టార్ క్యాంపెయినర్ గా చెబుతున్నానంటూ మాట్లాడారు. ఈ వీడియోలు కూడా తెగ వైరల్ అవుతున్నాయి. ఇక పార్టీలోని చాలా మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ... రేవంత్ రెడ్డికి మద్దతుగా గట్టిగా తిప్పికొట్టని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందిమరికొందరు నేతలు రేవంత్ రెడ్డికి మద్దతుగా మాట్లాడుతున్నారు. ఉచిత విద్యుత్ తీసివేయాలంటూ రేవంత్ రెడ్డి మాట్లాడలేదని... బీఆర్ఎస్ నేతలు రాజకీయంగా వాడుకునేందుకు ఇలా చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇక సీతక్కను సీఎంగా చేస్తామంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీలో చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా పర్యటను ముగించుకొని రేవంత్ రెడ్డి?. రాష్ట్రానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలపై మీడియా సమావేశం పెట్టి క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

## భద్రత ఉంటే సరిపోదు..

(మొదటి పేజీ తరువాయి)

తనపై కుట్రలు జరుగుతున్నాయని, స్కూల్స్‌ని మూసివేయడానికి కొందరు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. 2011లో తనను హత్యచేయడానికి యత్నించిన వారిని, దాడి జరుగుతుంటే అక్కడే వదిలేసి పారిపోయిన వారిని కూడా క్షమిస్తున్నానని అన్నారు. అంతేకాకుండా తనను ప్రాణాలతో రక్షించిన వారికి, కార్యకర్తలకు ఊపిరి ఉన్నంత వరకు రుణపడి ఉ ంటానని చెప్పారు.కాగా.. సలీం వ్యాఖ్యలతో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికే అక్బరుద్దీన్, అసదుద్దీన్ ఓవైసీ ఇద్దరూ హైసెక్యూరిటీ జోన్‌లో ఉన్నారు. నిరంతరం అనుచరులు కూడా భద్రతగా ఉంటారు. కేంద్రం కూడా భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకుంటోంది.

## పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి నిరాకరణ..!

(మొదటి పేజీ తరువాయి)

అనుమతుల విషయంలోనూ అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లోకి ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు, జాతీయ హోదా లభిస్తున్నాయని గుర్తు చేశారు. కర్ణాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను ఇస్తూ వేగంగా అనుమతులు ఇచ్చి.. పాలమూరు – రంగారెడ్డికి జాతీయ హోదా నిరాకరించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. పాలమూరు – రంగారెడ్డి, నల్గొండ పచ్చబడటం కేంద్రానికి ఇష్టం లేదన్నారు.

కృష్ణా జలాల్లో వాటా తేల్చరేం..

కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2, నాలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. కృష్ణా నదిలో 500 టీఎంసీల నీటి వాటాను తెలంగాణకు రావాల్సి ఉందన్నారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నా ట్రిబ్యునల్ నీటివాటాలను తేల్చలేదన్నారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా కేంద్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. దాంతో ప్రస్తుతం సాగునీటి ప్రాజెక్టుల నుంచి తెలంగాణ తన నీటివాటాలను ఉ పయోగించుకోలేకపోతుందన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం తెలంగాణ పట్ల వ్యవహరిస్తున్న తీరు నిరాశ కలిగించిందన్నారు. రాష్ట్రం అభ్యర్థలను విస్మరిస్తున్నారని, ఇతర రాష్ట్రాల మాదిరిగా అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్రం సహకరించకున్నా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలబెట్టామని, తెలంగాణ అభివృద్ధి పట్ల మా నిబద్ధతను అడ్డుకోలేరని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులపై రాజీలేని పోరాటం చేస్తామని, కేంద్రం అనుసరిస్తున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## సి ఎం ఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 13, ప్రజాపాలన :జిల్లాలో సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి రాజస్వ మండల అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి ఎం ఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సి ఎం ఆర్ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా ఆయా మండల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని, ప్రతి రైస్ మిల్ 18 గంటలు పనిచేసే విధంగా చూడాలని, లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా తహసిల్దార్లు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతిరోజు కనీసం 70 శాతం కంటే ఎక్కువగా ఉండేలా 2, 3 రోజులకు ఒకసారి ఆయా మండల తహసిల్దార్లు రైస్ మిల్లులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి జీవో నెంబర్ 58, 59 ద్వారా, సింగరేణి భూములలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న వారికి జీవో నెంబర్ 76 ద్వారా యాజమాన్య హక్కు కల్పిస్తూ ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ చేస్తుందని, ఈ క్రమంలో జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ఆయా సంబంధిత బకాయి ఉన్న రుసుములు చెల్లించేలా అవగాహన కల్పించి వసూలు చేయాలని, రుసుము చెల్లించేందుకు నిరాకరించినట్లయితే సంబంధిత అభ్యర్థుల భూములలో ఉన్న కట్టడాలను కూల్చివేసేందుకు నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని తెలిపారు. 2023లో అందిన దరఖాస్తులను పరిశీలించేందుకు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బృంద సభ్యులకు తగిన శిక్షణ అందించి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి భూ సమస్యలు లేకుండా అసలైన పట్టాదారులకు భూములు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి. ఎం.33, జి. ఎల్. ఎం. ద్వారా అందిన దరఖాస్తులను రికార్డుల పరంగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వెర్సస్ కాంగ్రెస్.. ధర్నాలు, దీక్షలు

ఖమ్మం, జూలై 13, :హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్.. ఇలా ప్రతి జిల్లాలోనూ పెద్దఎత్తున ఆందోళనలు చేశారు బీఆర్ఎస్ కార్యకర్తలు. కాంగ్రెస్‌కి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్ దిష్టిబొమ్మలు దగ్ధంచేసి నిరసన తెలిపారు. హైదరాబాద్ విద్యుత్‌సౌధ ముందు ధర్నాచేసిన ఎమ్మెల్సీ కవిత? కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రైతాంగం సంతోషంగా ఉండటం? రేవంత్‌కి ఇష్టంలేదన్నారు. అందుకే, తన మనసులో ఉన్న కుట్రను బయటపెట్టారన్నారు కవిత.ఇక, రేవంత్ పేరు చెబితేనే ఒంటికాలిపై లేచే మంత్రి మల్లారెడ్డి, తనదైన స్టైల్లో నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌కి పవర్ ఇస్తే రైతులకు పవర్ కట్ అవుతుందంటూ సెటైర్లు వేశారు.అసలు, ఉచిత విద్యుత్ పథకానికే బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ అన్నారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఫ్రీ పవర్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్దాం, 24గంటల త్రీ ఫేజ్ కరెంట్ ఇస్తున్నట్టు నిరూపించగలవా అంటూ కేటీఆర్‌కి సవాల్ విసిరారు ఎంపీ కోమటిరెడ్డి.బీఆర్ఎస్‌కి కౌంటర్‌గా ఆందోళనలు చేస్తూనే, రాహుల్‌గాంధీకి మద్దతుగా సత్యాగ్రహ దీక్షలు కూడా చేసింది కాంగ్రెస్. ఓవరాల్‌గా పోటాపోటీ ధర్నాలతో తెలంగాణలో పొలిటికల్ టెంపరేచర్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరి కొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. ఎన్నికలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాయి.. ఈ హీట్ అండ్ హాట్ పొలిటికల్ వెదర్ ఇవాళ్టితో ముగుస్తుందా? లేక, ఎన్నికల వరకు ఇంకా కొనసాగుతూనే ఉంటుందా?.. అసలు, తెలంగాణ రాజకీయం ముమ్ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. అనేది చూడాల్సి ఉంది..

## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న లింగాల కమలరాజు



ఎర్రుపాలెం జూలై 13 (ప్రజాపాలన ప్రతినిధి) ఎర్రుపాలెం మండల పరిధిలోని అనేక కార్యక్రమాలు పాల్గొన్న జడ్పిటిసి చైర్మన్ లింగాల కమల్ రాజు మొదటిగా బనిగండ్లపాడు గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు కింద మంజూరైన 14 లక్షల వ్యయం గల సిసి రోడ్లకు గురువారం జడ్పిటి చైర్మన్ లింగాల కమల్ రాజు,ఎంపీపీ దేవరకొండ శిరీష,వైస్ ఎంపీపీ రామకోటయ్య ,గ్రామస్తులు ప్రజాప్రతినిధుల సమక్షంలో రహదారులరోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామంలో మేదర కుమార్ పిడుగుపాటు గురై మరణించారు వారికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం వలన రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రేమిడిచర్ల లో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కార్మిక విభాగం నాయకులు కలపాల ప్రవీణ్ కుమార్తె అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కొత్తపాలెం గ్రామంలో పలువురిని పరామర్శించారు .రేమిడిచర్ల రోడ్డు వెడల్పు గురించి గ్రామస్తుల అడగా అధికారులతొ చెప్పి దానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్రుపాలెం విద్యుత్ సభ స్టేషన్ నందు అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.రాష్ట్రం ప్రజలకు 24 గంటలు కరెంటు అందిస్తుంటే మూడు గంటలు చాలని ప్రజలను మభ్యపెట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని, మూడు పంటలు కావాలా, మూడు గంటల కరంటు కావాలా ప్రజలే తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ, మదిర వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ బంధం శ్రీనివాసరావు, స్థానిక సర్పంచి మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్ వల్లి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరు భాస్కర్, గుర్రాల పుల్లారెడ్డి,నాయకులు దేవరకొండ రవి, ప్రభాకర్, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష, ఉపాధ్యక్షులు పద్మ, కార్యదర్శి సరోజిని, బిస్మిల్లా,వివిధ హోదాలో ఉన్న నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమ్మె కు ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరం..





ఇబ్రహింపట్నం జూలై తేది 13 ప్రజాపాలన ప్రతినిధి:గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె నేడు 8 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, సీఐటీయూ, ఐద్వా మహిళ సంఘం నాయకురాలు పుణ్యవతి, బీ ఎస్ పి పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి గ్యర జగన్, సీపీఎం నాయకులు చిదెడ్ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆవుల యాదయ్య, మాజి సర్పంచ్ సదానందందీక్ష శిబిరం వద్దకు వచ్చి కార్మికుల సమ్మె కు సంఘీభావంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది వారి న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు సమ్మె చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కార్మికులను వేదిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్,లింగం గౌడ్, చరణ్ ముదిరాజ్ ,గోవర్ధన్ రెడ్డి ,ధనరాజ్,కృష్ణ, బీ ఎస్ పి పార్టీ నాయకులు పల్లాటి రాములు, జీ మల్లేష్, రఘుపతి, ప్రవలాద్ ,వంగల కృష్ణ ప్రసాద్,గడ్డం మల్లెయ్య,కృష్ణ, సీపీఎం నాయకులు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, నాయకులు మాధవి, జగన్, శంకరయ్య, సురేష్ యాదయ్య, జంగయ్య, దాసు, రోసమ్మ,జ్యోతి,స్వరూప,అర్జున్, రెడియ తదితరులు పాల్గొన్నారు.

## లస్మన్నపల్లి గ్రామపంచాయతీ భవనానికి ఎంపీపీ భూమి పూజ






సైదాపూర్ ప్రజా పాలన జూలై 13 : మండలంలోని లస్మన్నపల్లి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...20 లక్షల ఈజీఎస్ నిధులతో నూతనంగా గ్రామపంచాయతీ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఏడు కొత్త గ్రామపంచాయతీలకు ,ఆరు పాత గ్రామపంచాయతీలకు నూతనంగా కొత్త భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. తొందరలోనే గ్రామ పంచాయతీల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ నిర్మించే స్థలాన్ని పంచాయతీరాజ్ డిఇ ప్రకాష్ రావు, ఈఈ శ్రీనివాసరావులు పరిశీలించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి ,పంచాయతీ రాజ్ ఏఈ యాదగిరి, ఉపసర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి ,సింగల్ విండో డైరెక్టర్ దోనపాటి రామ్రెడ్డి ,వార్డు సభ్యులు రేగుల సురేష్, మాతంగి వెంకటయ్య, తలారి శ్రావణి మురళి, కో ఆప్షన్ సభ్యులు కొట్టే వెంకట్రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీబీజేపీలో కొత్త దృశ్యం...

హైదరాబాద్, జూలై 13, :తెలంగాణ బీజేపీలో ఇప్పుడు కొత్త దృశ్యం కనిపిస్తోంది. ద్వితీయ శ్రేణిలో ఈ కల్లోలం స్పష్టంగా కనిపిస్తున్నట్టు చెబుతున్నాయి పార్టీ వర్గాలు. టీ బీజేపీ కొత్త అధ్యక్షుడే అందుకు కారణం అన్నది ఆ వర్గాల మాట. పార్టీ రాష్ట్ర కమిటీలో మార్పులు చేర్పులు ఉంటాయని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే తన టీంలో కొంత మందిని మార్చి కొత్తవారికి అవకాశం ఇస్తారని ప్రచారం జరిగింది. రాష్ట్ర పదాధికారుల్లో కొంత మందికి ఉద్వాసన ఉంటుందని, జిల్లా అధ్యక్షులను సైతం తప్పిస్తారన్న చర్చ ఇప్పటికే జరుగుతోంది. మార్పులు ఉంటే తమకు ఛాన్స్ ఇవ్వాలని ఈపాటికే బండి దగ్గర లాబీయింగ్ కూడా చేసేశారట కొందరు నాయకులు. అయితే వివిధ కారణాలతో అలాంటి మార్పులు ఏమీ జరగలేదు. కానీ? తనను తప్పించడానికి కొద్ది రోజుల ముందే కొత్తగా దాదాపు100 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యుల్ని నియమించారు బండి సంజయ్.అయితే? ఇప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మారారు. కిషన్ రెడ్డి పాత కమిటీలను ఉంచుతారా? లేక సొంత టీమ్‌ని ఏర్పాటు చేసుకుంటారా అన్న ఆందోళన కొందరు నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందట. మార్పులు జరిగితే మా పదవులు ఉంటాయా? ఊడతాయా అని పార్టీ ముఖ్యులందరి దగ్గర ఆరాతీస్తున్నారట అలాంటి భయాలున్న నాయకులు. కొత్త అధ్యక్షుడు వచ్చినప్పుడు కమిటీల్లో మార్పులు జరగడం కామన్. ఎవరు పగ్గాలు చేపట్టినా? తన సొంత జట్టు కావాలని కోరుకోవడం సాధారణంగా జరిగేదే. కానీ?పదవులు చేపట్టి ఎక్కువ రోజులు కానివారు, ఎన్నికల టైంలో పార్టీలో క్రియాశీలకంగా ఉండాలనుకుంటున్న నాయకులే ఇప్పుడు ఎక్కువగా టెన్షన్ పడుతున్నట్టు తెలిసింది.మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు పెద్దగా టైం లేనందున ఇప్పుడు కిషన్ కొత్త జట్టును ఏర్పాటు చేసుకుంటారా? లేక ఉన్నవాళ్ళతోనే లాగించేస్తారా అన్న చర్చ కూడా నేతల మధ్య జరుగుతున్నట్టు తెలిసింది. ఈ విషయంలో కిషన్‌రెడ్డి కూడా ఇప్పటిదాకా నోరు విప్పలేదు. మార్పులు ఉంటాయనిగాని, ఉండవని గాని చెప్పకపోవడంతో నేతల్లో టెన్షన్ ఇంకా పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఏ నిర్ణయమైనా ? సమష్టిగానే ఉంటుందన్న సంకేతాలు మాత్రం వస్తున్నాయట. పూర్తిగా కాకున్నా.. కొంతమేరకైనా?. మార్పులు ఉండవచ్చని, అదికూడా పార్టీ కేంద్ర నాయకత్వం సూచనల మేరకేనన్న ప్రచారం కూడా జరుగుతోంది. మొత్తానికి? ఈ పరిణామాలతో ప్రస్తుత కమిటీలో ఉన్న కొందరిలో మాత్రం గుబులు మొదలైందట. పార్టీ పదవులు ఊడకుండా ఎవరి పరిధిలో వారు లాబీయింగ్ చేస్తున్నట్టు తెలిసింది.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కన్నుమూత



శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్, ఛైర్మన్ డాక్టర్ బొప్పన సత్యనారాయణ రావు కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 75 సంవత్సరాలు. అనారోగ్యంతో హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. బీఎస్ రావు భౌతిక కాయాన్ని స్వస్థలం అయిన విజయవాడకు తరలిస్తున్నారు. జూలై 14 విజయవాడలో బీఎస్ రావు అంత్యక్రియలు జరగనున్నాయిబొప్పన సత్యనారాయణ రావు తొలినాళ్లలో యూకే, ఇరాన్ లో డాక్టర్ గా పని చేశారు. అనంతరం భార్యతో కలిసి 1986లో శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించారు. అందులో భాగంగా తొలుత విజయవాడలోనే తొలి జూనియర్ కాలేజీని పెట్టారు. విజయవాడ నుంచి నెమ్మదిగా తమ కాలేజీలను పెంచుకుంటూ పోయారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వీరి కాలేజీలు నెలకొల్పారు. మొత్తం 321 జూనియర్ కాలేజీలు, 322 శ్రీ చైతన్య టెక్నో స్కూళ్లు, 107 సీబీఎస్ఈ స్కూళ్లను వీరు నడుపుతున్నారు.

# ఓల్డ్ సిటీలో ఫోన్లు ఎత్తాలంటే భయం

హైదరాబాద్, జూలై 13, :ఫోన్ వస్తే చాలు.. అక్కడి ప్రజా ప్రతినిధులు హడలెత్తిపోతున్నారు. ఫోన్ రింగ్ టోన్ వారి గుండెల్లో.. భయం గంట మోగిస్తోంది. ఒక్కసారి ఫోన్ ఎత్తితే.. గంట తిరిగే సరికి సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతుందట. చేతిలో ఫోన్ ఉంది కదా అని ఎడా పెడా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు. ఆ కాల్ రికార్డింగ్లు బయటకు వచ్చి వారిని వ్యక్తిగతంగా వేధించడమే కాదు.. పదవులకే ఎసరు తీసుకువచ్చేలా ఉందంటూ లబోదిబోమంటున్నారు.. పలువురు ప్రజాప్రతినిధులు.. ఈ పొలిటికల్ క్రైమ్ కథా చిత్రమ్ ఎక్కడిదో కాదు.. మన హైదరాబాద్ నగర కహానీనే..హైదరాబాద్ ఓల్డ్ సిటీ.. మాస్ ఏరియా అడ్డా. టైంపాస్ బ్యాచ్ లతో చార్మినార్ గల్లీలన్ని హౌస్ ఫుల్. రాత్రంతా పిచ్చాపాటి ముచ్చట్లే. ఖాళీ దొరికితే చాలు బాతాఖానితో కాలం వెళ్లదీస్తారు. ఇలాంటి కొన్ని బ్యాచ్లు.. హైప్రొఫైల్ క్యాండెట్ లను టార్గెట్ చేస్తున్నాయి. ఫోన్ చేసి మరి రికార్డింగ్.. ట్యాపింగ్ కు పాల్పడుతోంది. ఇలా ఓ గ్యాంగ్ వేళాపాళ లేకుండా ప్రజా ప్రతినిధులకు ఫోన్స్ చేసి సమస్యలు విన్నవిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం, ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైందని వేధిస్తోంది. వాళ్లు మాట్లాడిన మాటలను రికార్డ్ చేసిన అనంతరం సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేస్తోంది.ఇక ఆ ఆడియో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. సీన్ రివర్స్ అయి.. సితార్ అవుతోందని ప్రజాప్రతినిధులు లబోదిబోమంటున్నారు.. అలా బయటికి వచ్చిన ఆ ఆడియో విన్న నెటిజన్లు సెటైర్లతో కామెంట్ బాక్స్ ను తెగ నింపేస్తున్నారు. దీంతో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వెళ్తుంది. ఫోన్ చేస్తే కోప్పడుతారన్న చెడ్డ పేరు కూడా పెద్ద లీడర్లకు వెంటాడుతోంది. ఈ ఎఫెక్ట్ ఎన్నికల సర్వేలో అటో.. ఇటో.. అని తేలుతుందని నెత్తిబాదుకుంటున్నారు.

ఈ ఫీడ్ బ్యాక్.. ఫలానా ప్రజాప్రతినిధి గురించి ప్రజలు ఇలా మాట్లాడుకుంటున్నారంటూ హైకమాండ్ కు వెళ్తుందని.. దీంతో వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వాలా..? వద్దా..? అన్న ఆలోచనలో పార్టీ పెద్దలు ఉండే అవకాశం ఉందని నాయకులు తెగ మదనపడుతున్నారు.. అయితే, కొంత మంది చేసే కాల్స్ తమ నెత్తిమీదకు తీసుకువస్తాయని చివర వరకు వాళ్లు కూడా ఊహించలేకపోతున్నామని.. అందుకే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని నాయకులు బాహాటంగా మొత్తుకుంటున్నట్లు పేర్కొంటున్నారు.పేరు మోసిన లీడర్లు.. కొత్త కొత్త ఫోన్ నెంబర్లతో ఫోన్ వస్తే.. ఫోన్ ఎత్తడానికి వంద సార్లు ఆలోచిస్తున్నట్లు సమాచారం.. ఇలాంటి ఫేక్ కాల్స్ పై గతంలో చాలా మంది ఫిర్యాదు చేశారు. దీంతో పలువురిపై కేసులు సైతం నమోదయ్యాయి. అయితే, ఇప్పుడు మళ్లీ ఇప్పుడు స్టార్ట్ అవ్వడంతో.. పొలిటికల్ కెరీర్ కు ఎక్కడ స్టాప్ పడుతుందోనని.. మదనపడుతున్నారు.. ఏదీఏమైనా.. ఈ నయా.. ఫోన్ పొలిటికల్ క్రైమ్ కథా చిత్రమ్.. ఇప్పుడు పాతబస్తీలో తెగ హాట్ టాపిక్ గా మారింది.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 14, జులై 2023

# ఒక అసంపూర్ణ శ్రావ్యకావ్యం

కొన్నిగళాలకు కాలాన్ని అధిగమించి మన హృదయాల లోతుల, మూలలను తాకే శక్తి ఉంటుంది. వారి గొంతులో ప్రతి స్వరమూ, ప్రతి సంగతీ, భావుకతతో అల్లుకొని ఉద్వేగపూరితమైన వ్యక్తీకరణ పొందుతుంది. అందుకే వారు సమాజంపై చెరగని ముద్రవేస్తారు. అటువంటి కళాకారుడూ, తెలంగాణ ప్రజల ప్రియ గాయకుడూ సాయిచంద్. తెలంగాణ అమరులను గన్న తల్లుల ఆవేదనా స్వరమై పెల్లుబికిన వేద సాయిచంద్. సాయిచంద్‌ను కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేస్తున్నప్పుడు, సాయి పుణికిపుచ్చుకున్న తెలంగాణ వారసత్వం, లక్షలాది ప్రజల హృదయాలపై అతను చూపిన ప్రగాఢ ప్రభావం, తను సంలీనమైన సాంస్కృతిక ఉద్యమ ఉత్సవం మన హృదయాలను పట్టి ఊపేస్తున్నది. తరతరాలుగా ప్రజలను ఉద్యమావేశంతో ఉడుకెత్తిస్తున్న తెలంగాణ గాన సంస్కృతి, వ్యాపార కళలకు భిన్నమైన ప్రత్యామ్నాయ పాటల ఒరవడి, సాయి పాటల ఉరవడికి సజీవ చేతనగా నిలిచింది. లక్షలాది మందితో పోటెత్తే సభల్లో, ఉత్తుంగ తరంగమై నర్తిస్తూ, పాటల్ని పండిస్తూ, మండిస్తూ, జనాన్ని ఆవేశ ప్రపంచంలోకి ప్రయాణం చేయించే ఆ నైపుణ్యం సాయికి ఎక్కడి నుంచి వచ్చింది? నిండా నలభై వసంతాలైనా చూడలేదు కానీ సాయిచంద్ కన్నువిచ్చిన నాటి నుండి కన్ను మూసేదాకా వివిధ ఉద్యమాల, విభిన్న భావజాలాల ప్రభావాలకు లోనయ్యిండు. తెలిసో తెలియకనో, లేక అందరిపట్లా అన్నిటిపట్లా ఉన్న ఇష్టంతోనో గానీ అన్ని ఉద్యమాల సమన్వయ దృక్పథాన్ని వెతుక్కున్నడు. రెక్కల కష్టం తప్ప మరేమీ లేని బడుగుజీవుల రాజకీయాలు బలపడుతున్న ఉద్యమ ఋతువులో, తెలంగాణ పల్లెలు భూస్వామ్య పునాదుల్ని పెకిలిస్తున్న నూతన పరివర్తనలో వికసించిన అరుణోదయ విప్లవ రాగాలు వేద వెంకట్రాములు గొంతులో పల్లవించినయి. తల్లి మణెమ్మ చనుబాలు తాగుతూనే తండ్రి వెంకట్రాములు పాటల చాలునూ గొంతులోకి ఒంపుకున్నడు సాయిచంద్. అందుకేనేమో "నాన్నా నాన్నానాన్నా నీ మనసెంత మంచిదో నాన్నా" అనే పాటను మనసు పెట్టి రాసి పాడిండు. కన్నతల్లి కరెంటు షాకుతో తన చేతుల్లోనే కన్నుమూసినప్పుడు తల్లడిల్లి బేదిలైపోయిన పిల్లవాడు పాటమ్మఒడిలోనే కన్నీటిని ఒత్తుకున్నడు. అమ్మనూ, పాటమ్మనూ కలవరిస్తూ, పలవరిస్తూ పట్నమొచ్చినా అభ్యుదయ సంస్కారాన్ని విడిచిపెట్టలేదు. తనను, తనలాంటివాళ్ళనూ కడజాతివాడిగా అవమానించే కులపీడన పార్శ్వమూ సాయి గుండెను కుదిపేసింది. అందుకే నెక్లెస్ రోడ్ మీద అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగిన రోజున సాయి కంఠం చంద్ర నిప్పుల సెగలు చిమ్మింది. తను పుట్టిన పాలమూరు నేలమీది వలస కూలీల దుఃఖం వెనకున్న ప్రాంతీయ వివక్షా కోణం సాయి గుండెను మెలిపెట్టింది. సుడిగాలిలా ఉద్యమంలోకి దూసుకొచ్చిండు. ధూంధాం సభలలో గులాబీ గంధమై పరివ్యాప్తమైండు. రాళ్ళను సైతం కరిగించే రాగమై కన్నీటి సుడులు సృష్టించిండు. స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన వేళ తెలంగాణ పునర్నిర్మాణ గాన కేతనమై రెపరెపలాడిండు. సాయి అన్నా, సాయి పాడే పాటన్నా కేసీఆర్ గారికి లావు ప్రేమ. కలిసి భోజనం చేస్తూ "సాయీ ట్యూన్ ఏంది? ఒక్కసారి అను" అని అడిగితె, సాయి పాడుతుంటే, సార్ పదాలు అల్లిన సన్నివేశాలున్నాయి. "వలసలతో వలవల విలపించు కరవు జిల్లా, పెండింగ్ ప్రాజెక్టులన్నీ వడివడిగా పూర్తిచేసి, నిండిన చెరువులలో పన్నీటి జలకమాడి, పాలమూరు తల్లి పచ్చని పవిట కప్పుకున్నది" అంటూ కేసీఆర్ ఆశువుగా అల్లిన చరణాలను సాయి మరింత మక్కువగా పాడిండు. గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా సాయికి సముచిత గౌరవం కల్పించిండు కేసీఆర్. ప్రగతి నివేదన సభలలో కేసీఆర్ ఆగమనానికి ముందు, వాన రాకడకు ముందు వినిపించే తూనీగల రెక్కల ఝుంకారం వలె సాయి తన పాటల సందడితో సంబురం నింపిండు. అందుకే పార్టీలోని ప్రతి కార్యకర్తకూ సాయి ప్రేమాస్పదుడయిండు. తెలంగాణ తల్లికి పాటలతో పట్టుపుట్టం చుట్టిన సాయిచంద్ గీతాల ప్రస్థానం మూడు ఉద్యమాల కలనేత. దానికి తోడు సుశిక్షిత గాత్రం, శ్రుతిని నిలబెట్టే సాధన, లయతో క్రీడించే ఒడుపు ఆ నేతకు సాయి అద్దిన జరీ అంచు. సాయి గొంతులో తెలంగాణ జానపదీయత, ఆత్మీయత అందంగా పరిమళించినయి. అందుకే సాయి మీద అందరికీ అంత ప్రేమ, అభిమానం. కష్టాల రాపిడిలో కనలిపోయిన సాయికి బతుకులో పైకెదగాలనే బలమైన కాంక్ష నాటుకున్నది. ఒక్కో సోపానాన్ని ఎక్కుతూ ఇంతదాకా వచ్చిండు. రేపోమాపో చట్టసభల్లోనూ తన గళాన్ని మోగించేవాడే, కానీ ఎందుకో ఎక్కువ ఒత్తిడికి లోనయ్యిండు. 'అసూయా గ్రస్త లోకం కదా అన్నా! ఎప్పుడు ఏమైతదో, చలామణీలో ఉండాలన్నా' అని అనేవాడు. ఆటపాటల వంటి ఆలుమగలు సాయిచంద్, రజని. సాయిచంద్ లేని రజని చంద్రుడు లేని వెన్నెలై దుఃఖిస్తున్నది. తండ్రి తొడుక్కున్న అంగీని కప్పుకొని నాన్న స్పర్శను వెతుక్కుంటున్న కొడుకును చూసి అందరి మనసులూ తల్లడం మల్లడం అయిపోతున్నయి. అంతరాలు లేని ప్రపంచం కోసం ఆడిపాడిన ఆ గుండె, తెలంగాణ ప్రజల్లో స్వాభిమానాన్ని, ఐక్యతను పాదుకొల్పాలని పరితపించిన గుండె, రేపటి ఉదయాలను పాటలుగా ఎగరెయ్యాలని వేగిరపడిన ఆ గుండె అలుపుదీర్చుకునే ప్రయత్నంలో అమాంతంగా ఆగిపోయింది. సారవంతమైన పాలమూరు మట్టిపాట అర్ధాంతరంగా మూగబోయింది. సాయి హృదయ గానం ఆగిపోవచ్చు కానీ సమానత్వ విలువలు పరిమళించే ప్రతిపొద్దులో సాయి ఉదయ గానమై వినిపిస్తాడు. తెలంగాణ జీవితంలో సంక్షేమం సంతోషం నిండిన ప్రతి ఘడియలో సాయి మధుర సంగీతమై మ్రోగుతుంటాడు. తను జీవశక్తితో చలించిన ఉద్విగ్న క్షణాలన్నీ వీడియోల్లో, ఆడియోల్లో చెరగని గురుతులై మనల్ని మురిపిస్తూనే ఉంటాయి. వీడ్కోలు మిత్రమా సాయీ! అసంపూర్ణ శ్రావ్య కావ్యమై నువ్వు విశ్రాంతి తీసుకున్నావు. నీ పాట మాత్రం నువ్వు ఆశించిన విక్రాంతి కోసం నక్షత్ర కాంతిని పరుస్తూనే ఉంది.

# ఉమ్మడి పౌర స్మృతి-బిజెపి ద్వంద్వ వైఖరి




ఒక దేశానికి ఒక చట్టం అంటూ ఏకరూపత (యూనిఫార్మిటీ) వుండాల్సిన అవసరం గురించి ప్రధాని, బిజెపి నేతలు అనర్గళంగా ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరోపక్క నాగాలాండ్‌లో మహిళల హక్కులపై బిజెపి కపట ప్రేమ ఒలకబోస్తున్నది.

**నాగాలాండ్ ఉదాహరణ**

నాగాలాండ్‌లో 2012 నుండి స్థానిక సంస్థల ఎన్నికలు లేవు, మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు ఇవ్వడానికి నాగా గ్రూపుల్లో అనేక గ్రూపులు వ్యతిరేకించడమే ఇందుకు కారణం. మహిళలకు రిజర్వేషన్లు అనేది నాగా సాంప్రదాయ చట్టాలకు వ్యతిరేకమని వారు భావిస్తున్నారు. కానీ, నాగా మహిళా సమాఖ్య నాయకత్వంలో నాగా మహిళలు మూడో వంతు రిజర్వేషన్‌ను బలంగా కోరుతున్నారు. ఇందుకు దేశవ్యాప్తంగా మహిళా సంఘాల మద్దతు కూడా వుంది. ఇదంతా పురుషాధిపత్య భావన తప్ప నాగా సాంప్రదాయ చట్టాల్లో ఇటువంటి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏమీ లేదని వారు పేర్కొంటున్నారు. దీనిపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అఫిడవిట్‌ను సమర్పించడం లేదంటూ గత కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. ఇది మహిళల హక్కులకు సంబంధించిన అంశమన్నది స్పష్టం. 'ముస్లిం కూతుళ్ళ' గురించి ఎంతగానో ఆందోళన చెందే ప్రధాని 'నాగా కూతుళ్ళ'పై పూర్తిగా మౌనం వహించారు. దీనివల్లే వారికి రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ హక్కు నిరాకరించబడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు దీనిపై మౌనంగా వుంది? ఈ ఏడాది ఏప్రిల్‌లో, ఎన్నికలు ముగిసిన వెంటనే, బిజెపి భాగస్వామిగా గల కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం, స్థానిక సంస్థల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ హక్కును నిరాకరిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టింది బిజెపి నేతే. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు తెమ్‌జెన్ ఇమ్నా తమ ప్రభుత్వ చర్యను సమర్థించారు. గిరిజన సంస్థలతో చర్చించేందుకు మరింత సమయం అవసరమని అన్నారు. బిజెపికి అనుకూలంగా వుంటే, ద్వంద్వ వ్యవస్థ మంచిది, కానీ ఒక ప్రత్యేక కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తే మాత్రం వారు ఒక చట్టం గురించి మాట్లాడతారు! ఈ నాగాలాండ్ ఉదాహరణ ఏం రుజువు చేస్తోంది? మహిళల హక్కుల కోసం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలన్న బిజెపి సిద్ధాంతంలోని బూటకాన్ని బయటపెడుతోంది. నాగాలాండ్‌లో, మహిళలపై పురుషుల హక్కుల ఏకరూపతనే బిజెపి ఆమోదించింది. 'నాగా కూతుళ్లు' డిమాండ్ చేస్తున్నప్పటికీ మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ ఇవ్వడానికి నిరాకరించింది. రెండవది, నాగాలాండ్‌లో, సాంప్రదాయ చట్టానికి పితృస్వామ్య భావజాలాన్ని భాష్యంగా చెప్పిన ఛాందసవాదులతో బిజెపి జత కట్టింది. ఇక మూడవది, ఈ విషయంలో మార్పు కావాలంటే, అత్యంత ముఖ్యులైన మహిళలతో కలిసి నాగా కమ్యూనిటీతో చర్చలు జరపడం కీలకమైనదని సూచిస్తోంది.

కుటుంబ చట్టంతో సహా గిరిజన కమ్యూనిటీలకు ప్రత్యేక రక్షణ కల్పించే రాజ్యాంగ నిబంధనలకు ఒకవైపు మద్దతునిస్తూనే, సంస్కరణల ద్వారా కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు హామీ ఇచ్చేలా కమ్యూనిటీల్లో అందరూ కృషి చేయడానికి సిపిఎం మద్దతునిస్తోంది. సాంప్రదాయ చట్టాన్ని రద్దు చేయాలన్నది ఇక్కడ వాదన కాదు, దాన్ని సంస్కరించాలన్నది లక్ష్యం.

**పర్సనల్ చట్టాల్లో సంస్కరణలు**

పర్సనల్, సాంప్రదాయ చట్టాల్లో సంస్కరణలు అత్యవసరం. నాగాలాండ్ కేసులో చూసినట్లుగా ఏ సంస్కరణలనైనా వ్యతిరేకించే కమ్యూనిటీల్లోని రాజకీయ పలుకుబడి గల వ్యక్తులకు మద్దతిచ్చేది బిజెపి, దాని ప్రభుత్వాలే. చివరకు, చర్చిలో సంస్కరణలు తీసుకురావడానికి సంబంధించి కూడా కన్జర్వేటివ్ అభిప్రాయాలను కలిగివున్న వారి వైపే బిజెపి నిలబడుతోంది. కేవలం ముస్లిం కమ్యూనిటీకి సంబంధించి మాత్రమే బిజెపి, ఆ పార్టీ ప్రభుత్వాలు చాలా దూకుడుగా ఆ కమ్యూనిటీని లక్ష్యం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితి, మతం ప్రమాదంలో పడిందంటూ మతతత్వ ఎజెండాను లేవదీయడానికి, ఎలాంటి మార్పునైనా వ్యతిరేకిస్తూ ప్రజలను సమీకరించడానికి కమ్యూనిటీలోని కన్జర్వేటివ్ శక్తులకు వీలు కల్పిస్తోంది. బిజెపి మెజారిటీవాద రాజకీయ చట్రపరిధి కమ్యూనిటీల్లోని సంస్కరణవాదులను ఆత్మరక్షణ వైపునకు తోయడం వాస్తవం. సంస్కరణలు తీసుకురావాలన్న ముస్లిం మహిళల డిమాండ్లను పరిశీలించడానికి ముస్లిం కమ్యూనిటీల్లోని ఛాందసవాదులు తిరస్కరిస్తున్నారు. పైగా, ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులుగా తమని తాము ప్రకటించుకునే రాజకీయ శక్తులు ఎన్నడూ ఈ సంస్కరణల అవసరం గురించి మాట్లాడలేదు. పైగా ఇందుకు విరుద్ధంగా అసమానమైన యథాతథ స్థితిని మరింత బలోపేతం చేయడానికి బిజెపి మెజారిటీవాదాన్ని వారు ఉపయోగించుకుంటున్నారు. ఇటువంటి ప్రగతిశీల నిరోధక వైఖరులు లక్షిత ప్రచారంలో బిజెపికి మాత్రమే సాయపడతాయి. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకు సమాన హక్కులు కావాలన్న అత్యవసరమైన, వాస్తవికమైన అంశం నుండి దృష్టి మళ్ళించాలని కోరే భిన్న ధోరణులను వ్యతిరేకించడం అన్నిటికంటే తక్షణ అవసరంగా వుంది. చారిత్రకంగా ఇది అత్యంత వివాదాస్పదమైన అంశం. ఎందుకంటే అంతిమ విశ్లేషణలో మహిళలను నియంత్రించడంపై, కుటుంబంలో మహిళల పరాధీనతపై ఇది ఆధారపడి వుంది. ఛాందసవాద శక్తులతో ఎలాంటి రాజీ వుండబోదు. కానీ సంస్కరణల క్రమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు గాను కమ్యూనిటీల్లో యంత్రాంగాలను ఏర్పాటు చేయాల్సి వుంది. ఈ ప్రక్రియకు సిపిఎం కట్టుబడి వుంది. ముస్లిం మహిళలతో సహా వివిధ కమ్యూనిటీల్లో పర్సనల్ చట్టాల్లో (పర్సనల్ చట్టాల్లోనివన్నీ పురుషులు రూపొందించిన భాష్యాలే) మహిళా వ్యతిరేక సాంప్రదాయాలు, పద్ధతులకు స్వస్తి పలకాలన్న మహిళల డిమాండ్‌కు మద్దతునిస్తోంది.

**గోవా పౌర స్మృతి ఒక ఉదాహరణ**

గోవా పౌర స్మృతి గురించి బిజెపి అదేపనిగా ఊదరగొడుతోంది. ఇటీవల, ఉత్తరాఖండ్‌లో ఒక బహిరంగ సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో యుసిసిని రూపొందించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నందుకు అభినందించారు. "గోవాలో యుసిసి వున్నట్లైతే, దేశంలోని మిగిలిన భాగంలో ఎందుకు వుండకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. కానీ ఆయన ఇటువంటి ప్రకటన చేయడానికి ముందు వాస్తవాలను అధ్యయనం చేయాలి. వాస్తవానికి, అటువంటి కోడ్ ఎందుకు పనిచేయదో చెప్పడానికి గోవా సివిల్ కోడ్ మంచి ఉదాహరణ. కొన్ని రంగాల్లో గోవా ఉమ్మడి పౌర స్మృతిలో ఉమ్మడి చట్టాలు వర్తిస్తాయి. కానీ ఇతర పలు రంగాల్లో మాత్రం వివిధ కమ్యూనిటీల కుటుంబ చట్టాల ప్యాకేజీగా వుంటాయి. ఇవి అసమానంగా వుంటాయి. ఉదాహరణకు, వివాహ రుజువుకు సంబంధించి కేథలిక్కులకు విడిగా నిబంధనలు వుంటాయి. చర్చిలో వివాహం చేసుకున్న వారిని పౌర చట్టంలోని విడాకుల నిబంధనల కింద మినహాయించారు. ముస్లింలు బహు భార్యత్వ వివాహాలను చేసుకోలేరు. నిర్దిష్ట పరిస్థితుల్లో, హిందూ పురుషులను బహు భార్యత్వాన్ని కలిగి వుండేందుకు అనుమతించారు. "ది జెంటిల్ హిందూ కస్టమ్స్ అండ్ యూసేజెస్ కోడ్"గా పిలవబడే గోవా కోడ్‌లో విడిగా వున్న సెక్షన్ కింద ఇది అనుమతించారు. ఇందులోని నిబంధనలు అత్యంత తిరోగమన ధోరణిలో వుంటాయి. హిందూ మహిళ 25 ఏళ్ళలోగా బిడ్డను కనకపోయినా లేదా 30 ఏళ్ళలోగా కొడుకును కనకపోయినా ఆ భర్త రెండో వివాహం చేసుకోవచ్చు. ఒకవేళ హిందూ మహిళ వ్యభిచారానికి పాల్పడితే ఆ కారణంతో విడాకులు కోరవచ్చు. కానీ పురుషుడు గనక ఆ పనే చేస్తే విడాకులకు అది కారణం కాదు. అందుకే బిజెపి గోవా కోడ్‌ను ఉటంకిస్తోందా? వారే ఇప్పుడు అక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అటువంటపుడు మహిళా వ్యతిరేక నిబంధనలు ఇంకా ఎందుకు చట్టంగా వున్నాయి? కనుక గోవా కోడ్ అనుభవం కూడా అదే చెబుతోంది. కొన్ని సందర్భాల్లో మహిళల హక్కులకు సంబంధించి మూకుమ్మడి చట్టంలో నిర్ణయించిన సమాన ప్రమాణం/కొలబద్ద అత్యంత అధ్వాన్నమైంది కావచ్చు. రెండో అంశమేమంటే ఆ గోవా కోడ్ కూడా ఇతర పౌర చట్టాలను పరిగణనలోకి తీసుకోవలసే వచ్చింది. తమ కమ్యూనిటీల్లో సామాజిక, చట్టపరమైన సంస్కరణల కోసం, అలాగే మహిళల కోసం అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలు, వారి సంఘాలు సాహసోపేతంగా సాగించిన పోరాటాల ద్వారా సిపిఎం వైఖరి ఏమిటనేది తెలియచేయబడింది. మహిళలకు సంబంధించి సమాన హక్కులు వంటి కీలకమైన అంశాన్ని మతపరమైన అంశంగా మార్చడానికి, ఉమ్మడి పౌర స్మృతి పేరుతో సమాజాన్ని చీల్చడానికి, బిజెపి చేస్తున్న ప్రయత్నాలను సిపిఎం వ్యతిరేకిస్తోంది. సిపిఎంకి సంబంధించినంతవరకు, అన్ని కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు అనేది కీలకమైన ప్రశ్న. ఏకరూపత సమానత్వంతో సమానం కాదు. దీనిపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి 21వ లా కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రాతిపదికగా చేసుకోవాలి. ఈ నివేదికను చర్చించడానికి ఎందుకు తిరస్కరిస్తున్నారో భారత ప్రజలకు బిజెపి ప్రభుత్వం తెలియచేయాలి.

# ఆలోచనాపరులు నిద్ర లేవాలి!




ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి కనీస న్యాయాన్ని నిరాకరించడమే గాక, ఇక్కడి భాషా సంస్కృతులను చిన్నచూపు చూశారు. ఈ ఆర్థిక సామాజిక అక్రమ చట్రాన్ని తెలంగాణ పౌర సమాజంలోని ఆలోచనాపరులు ప్రజలకు విశదీకరించి చెప్పారు, ఉద్యమ దిశగా ప్రజలను సమాయత్త పరిచారు. ఇక్కడ 'పౌర సమాజం' అంటే మెరుగైన సమాజం కోసం ప్రజా సమూహాలను ప్రభావితం చేసే మేధావులు, కవులు, రచయితలు, గాయకులు అన్న అర్థంలో వాడుతున్నాను. వీరు కలిగించిన తెలివిడి వల్లనే తెలంగాణ రాష్ట్ర కాంక్ష ప్రజల మనసుల్లో వేళ్ళూనుకొన్నది. తెలంగాణ ఉద్యమంలోనే గాక, సాకారంలోనూ వీరి పాత్ర గణనీయమైనది. అయితే ఆ సమయంలో ఒక వర్గం ప్రజాస్వామ్యం ముసుగులో ఉద్యమానికి సారథ్యం వహించిన సందర్భంలో పౌర సమాజం ఆచితూచి అడుగులు వేయలేకపోయింది. దాని ఫలితంగానే నేటి ప్రభుత్వ విధానాల విషయంలో చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది. తెలంగాణ ఉద్యమం తర్వాత ఈ ప్రాంత ప్రజల మౌలిక విముక్తి జరుగుతుందని నమ్మబలికిన నాయకుడు అధికారంలోకి వచ్చాక ఈషణ్మాత్రం ఆ దిశగా అడుగులు వేయలేదు. ప్రజల ఆకాంక్షలను ఏకపక్షంగా గాలికి వదిలేసాడు. తన మార్గంలో ఇష్టారాజ్యంగా పాలన కొనసాగించాడు. ఈ వైఫల్యాన్ని పౌర సమాజం వ్యతిరేకించలేకపోవడం అటుంచితే, కనీసం సరైన నిరసనను కూడా వ్యక్తపరచలేకపోయింది. అందువలన తెలంగాణ ప్రజానీకానికి, ఆలోచనాపరులకు మధ్య పైకి కనిపించని ఒక అగాధం ఏర్పడింది. ప్రభుత్వం పౌర సమాజంలో నుంచి తన పల్లకీని మోసే తైనాతీలను అక్కున చేర్చుకొన్నది. వారు అందుకు అనుగుణంగా ప్రజల సాధకబాధకాలపై కలమెత్తే, గళమెత్తే తమ సృజనాత్మకత క్రియలను నిద్రపుచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథుల పేరిట బందీ అయిన కవులు, కళాకారుల స్వేచ్ఛకు లక్ష్మణరేఖ గీయడంతో వారు కేవలం ప్రభుత్వ పథకాలకు ప్రచారకులుగా మిగిలిపోయారు. పాలకవర్గాలు ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాలను నయానా భయానా తమ చెప్పుచేతుల్లో ఉంచుకునే, వాటిని ప్రత్యక్షంగానో పరోక్షంగానో హస్తగతం చేసుకొనే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. ఫలితంగా ఆయా యాజమాన్యాలు ప్రభుత్వ మూస వార్తల పాలసీలకు తలొగ్గాల్సి వస్తున్నది. తొమ్మిదేళ్ళ పాలన తర్వాత ప్రభుత్వ విధి విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. కనీసం ఇప్పుడైనా పౌర సమాజం క్రియాశీలకంగా వ్యవహరించాలి. పాలనా పద్ధతులపై వ్యతిరేకతతో ఉన్న తెలంగాణ జన సామాన్యానికి వారి చేతిలో ఉన్న ఓటు హక్కును సరైన దిశలో ఉపయోగించుకునేలా దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ఆలోచనాపరులపై ఉన్నది. రానున్న నాలుగైదు నెలల కాలంలో తెలంగాణ పౌర సమాజం నిద్ర నటించకుండా, ఏ మాత్రం తాత్సారం చేయకుండా సమాజాన్ని మేల్కొల్పాల్సిన గురుతర బాధ్యతను నిర్వర్తించాలి.

## రైతు ప్రాణం తీసిన టమాటా ధరలు



మదనపల్లె: పెరిగిన టమాటాధరలు ఒక రైతు ప్రాణాలు బలి తీసుకున్నాయి. మదనపల్లి – బోడిమల్లదిన్న గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి టమాటా పంట పండించి మార్కెట్లో అమ్ముతూ ఉంటాడు. టమాటా రేటు భారీగా పెరగడంతో గత 20 రోజుల్లోనే 30 లక్షల రూపాయల రాబడి వచ్చింది. డబ్బు కోసం ఆయనని హత్య చేయాలని కొందరు వ్యక్తుల కన్ను ఆయన మీద పడింది. బైక్ పై వస్తుండగా అడ్డగించిన దుండగులు, నోట్లో గుడ్డలు కుక్కి కాళ్ళు చేతులు కట్టేసి హత్య చేసారు. కుటుంబసభ్యులు, పోలీసులు టమాటా వ్యాపారులను అనుమానిస్తున్నారు. రూ30 లక్షలు రావాల్సిన అమౌంట్ బిల్లులు మృత దేహం వద్ద దొరికాయి.

## ప్రపంచం చూపు భారత్ వైపు..

(మొదటి పేజీ తరువాయి)

ల్యాండర్ మాడ్యూల్: చంద్రుడిపైకి రోవర్‌ను మోసుకెళ్లి దించేది ఇదే. రాకెట్ నుంచి విడిపోయిన తర్వాత అసలైన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. నిర్ణీత సుదూర కక్ష్య నుంచి చంద్రుడివైపు ప్రయాణిస్తుంది. చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద ఉపరితలంపై ల్యాండర్ దిగుతుంది. అనంతరం రోవర్ బయటకు వస్తుంది.

రోవర్: చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు రూపొందించిన పరికరం. ఇది చంద్రుడి పై ఉన్న మట్టి, మంచు, వాతవరణ పరిస్థితులను పరిశీలించి.. అక్కడి సమాచారాన్ని భూమికి పంపుతుంది. ఈ రోవర్ జీవితకాలం 14 రోజులు మాత్రమే.. అందులోని పరికరాలు వాతావరణంలో ప్లాస్మా ఆయాన్లు, ఎలక్ట్రాన్ల సాంద్రత, నీటి జాడలను గుర్తిస్తాయి.

చంద్రయాన్–3లో ప్రొపల్షన్ మాడ్యూల్‌లో రెండు పేలోడ్స్, ల్యాండర్‌లో 4 పేలోడ్స్, రోవర్‌లో రెండు పేలోడ్స్, అమెరికాకు చెందిన ఒక పేలోడ్‌ను అమర్చి పంపిస్తున్నారు. చంద్రయాన్%--%3 ద్వారా చందమామ రహస్యాలు తెలుసుకోవడమే కాకుండా.. అక్కడికి వ్యోమగాములను పంపించి.. మరిన్ని వివరాలు తెలుసుకునే ప్రయత్నాలు సైతం ప్రారంభమయ్యే అవకాశం వుంది.

ఆసక్తికరంగా.. చంద్రయాన్ ప్రయోగం

అంతకుముందు.. నాసా చేసిన ప్రయోగం అతి తక్కువగా రోజుల్లోనే పూర్తవగా.. ఇస్రో చేస్తున్న ప్రయోగం కొంచెం ఆలస్యం కానుంది. 40 రోజుల తర్వాత చంద్రయాన్–3 చంద్రుడిని చేరుకొంటుంది. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన 16 నిమిషాల తర్వాత ప్రొపల్షన్ మాడ్యూల్ విడిపోతుంది. ఆ తర్వాత ల్యాండర్ భూమి చూట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతూ.. అత్యంత సమీపంగా 170 కిమీ, అత్యంత దూరంగా 36,500 కిమీ కక్ష్యలో పరిభ్రమిస్తుంది. అనంతరం భూ కక్ష్యను వదిలి రాకెట్ చందమామ వైపు ప్రయాణిస్తుంది. ఇది చంద్రుడిని చేరుకునేందుకు 40 రోజులు పట్టనుంది. అయితే, చంద్రయాన్–3 విజయవంతం అయితే.. ప్రపంచంలో విజయవంతం చేసిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది. ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం భారత్ వైపే చూస్తోంది..

# సెకండ్ సూపర్ ఎకానమీగా భారత్

మరికొన్నేళ్లలో, సెకండ్ సూపర్ ఎకానమీగా ఇండియా ఎదుగుతుందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. జపాన్, జర్మనీనే కాదు, అమెరికాను కూడా దాటేసి ప్రపంచంలోనే రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందంటూ ఒక రిపోర్ట్ రిలీజ్ చేసింది. ప్రస్తుతం, 3,750 బిలియన్ డాలర్ల జీడీపీతో భారతదేశం ప్రపంచంలో 5వ అతి పెద్ద ఎకానమీగా ఉంది. ఫస్ట్ ప్లేస్‌లో అమెరికా (26,854 బిలియన్ డాలర్లు), సెకండ్ ర్యాంక్‌లో చైనా (19,374 బిలియన్ డాలర్లు), మూడో స్థానంలో జపాన్ (4,410 బిలియన్ డాలర్లు), ఫోర్త్ ప్లేస్‌లో జర్మనీ (4,309 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. ఇండియా తర్వాత... ఆరో స్థానంలో బ్రిటన్ (3,159 బిలియన్ డాలర్లు), సెవెన్త్ ప్లేస్‌లో ఫ్రాన్స్ (2,924 బిలియన్ డాలర్లు), ఎయిత్ ర్యాంక్‌లో ఇటలీ (2,170 బిలియన్ డాలర్లు), 9వ స్థానంలో కెనడా (2,090 బిలియన్ డాలర్లు), పదో స్థానంలో బ్రెజిల్ (2,080 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. జీడీపీ పరంగా చూస్తే, ప్రస్తుతం, అమెరికా–భారత్ మధ్య బోలెడంత గ్యాప్ ఉంది. అయితే, 2075 నాటికి (మరో 50 ఏళ్లలో) ఈ గ్యాప్ ఫిల్ కావడమే కాదు, అమెరికా కంటే ఇంకా ఎత్తుకు ఇండియా చేరుకుంటుందని గోల్డ్‌మన్ సాక్స్ రిపోర్ట్ చేసింది. 140 కోట్లు దాటిన జనాభా భారత్‌కు అతి పెద్ద ఆస్తిగా గోల్డ్‌మన్ సాక్స్ చెబుతోంది. దీంతోపాటు, సరికొత్త ఇన్నోవేషన్స్ ఉ టెక్నాలజీ, అధిక మూలధన పెట్టుబడులు, వర్కర్ ప్రొడక్టివిటీ పెరగడం వంటివాటిని తన అంచనాకు ఆధారాలుగా ఈ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ చూపుతోంది."రాబోయే 20 ఏళ్లలో, ఇతర దేశాలతో పోలిస్తే, భారతదేశ డిపెండెన్సీ రేషియో చాలా తక్కువగా ఉంటుంది" అని రిపోర్ట్‌లో వెల్లడించింది. అంటే, ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. మేక్ ఇన్ ఇండియా, లోకల్ టు గ్లోబల్, ఆత్మనిర్భర్ భారత్ లాంటి పథకాలను దృష్టిలో పెట్టుకుని గోల్డ్‌మన్ సాచ్స్ ఈ కామెంట్స్ చేసిందిపడిపోతున్న డిపెండెన్సీ రేషియోలు, పెరుగుతున్న ఆదాయాలు, ఆర్థిక రంగంలో బలమైన అభివృద్ధి కారణంగా భారతదేశ సేవింగ్స్ రేట్ పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా, మరిన్ని మూలధన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని క్లారిటీ ఇచ్చింది. రోడ్లు, రైల్వేల ఏర్పాటులో మౌలిక సదుపాయాల కల్పనకు భారత ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రిపోర్ట్‌లో వెల్లడైంది. మరిన్ని ఉద్యోగాలు సృష్టించి దేశంలో అతి భారీ సంఖ్యలో ఉన్న లేబర్ ఫోర్స్‌ను వర్క్‌లోకి తీసుకోవడం ద్వారా, మాన్యుఫాక్చరింగ్ ఉ సర్వీసెస్ కెపాసిటీలను పెంచుకోవడానికి ప్రైవేట్ రంగానికి ఇదే సరైన సమయం అని గోల్డ్‌మన్ సాచ్స్ చెబుతోంది.సూపర్ ఎకానమీగా ఇండియా ఎదగాలంటే కొన్ని రిస్క్‌లను తట్టుకుని ముందుకెళ్లాలి. వాటిలో ప్రధానమైంది లేబర్ ఫోర్స్. ఇండియన్ ఎకానమీలో లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ పెరగకపోతే ఆర్థిక వృద్ధి రిస్క్‌లో పడుతుందని తన రిపోర్ట్‌లో గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరించింది. "భారత్‌లో శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు గత 15 సంవత్సరాలుగా తగ్గింది" అని రిపోర్ట్‌లో వెల్లడించింది.

రిపోర్ట్‌లో అండర్‌లైన్ చేసిన మరో పాయింట్.. "లేబర్ ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్య రేటు పురుషుల కంటే చాలా తక్కువగా ఉంది"దీనిని బట్టి, పెరుగుతున్న జనాభా భారత్‌కు అతి పెద్ద ఆస్తి. దానిని సరిగ్గా ఉపయోగించుకుంటే భారత్ వెలిగిపోతుంది. జనాభాను ఉపయోగించుకోలేకపోతే, నిరుద్యోగం పెరిగి, ఎకానమీ దిగజారిపోయే ప్రమాదం కూడా ఉంది.

# ఢిల్లీని ముంచెత్తుతున్న వరదలు



న్యూఢిల్లీ, జూలై 13,:శ రాజధాని ఢిల్లీలో వర్షాలు దంచి కొడుతున్నాయి. వరద పోటుకు యమునా ఉగ్రరూపం దాల్చింది. నీటి మట్టం గంట గంటకు పెరుగుతోంది. 45 ఏళ్ల తర్వాత నది నీటిమట్టం 208.30 మీటర్లు దాటింది. వరద పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది.కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) పోర్టల్ ప్రకారం పాత రైల్వే వంతెన వద్ద నీటిమట్టం ఉదయం మొదటిసారి 207 మీటర్ల మార్కును దాటింది. సాయంత్రం రికార్డు స్థాయిలో 208 మీటర్లకు చేరింది. రాత్రి 8 గంటలకు 208.30 మీటర్లకు పైగా పెరిగింది. పాత రైల్వే బ్రిడ్జిపై రాత్రి 10 గంటలకు అత్యధిక నీటి మట్టంతో కొత్త రికార్డు నమోదైందని ప్రభుత్వం తెలిపింది. 1978లో యమునా నది నీటిమట్టం 207.49 మీటర్లకు చేరింది.యమునా నది నీటిమట్టం క్రమంగా పెరుగుతుండటంతో నది వెంబడి పలు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. దీంతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారుబోట్ క్లబ్‌కు చెందిన 17 బోట్లు, ఇరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్ డిపార్ట్ మెంట్‌కు చెందిన 28 బోట్లను సహాయక చర్యల కోసం విధుల్లో ఉంచినట్లు ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 45 బోట్లను దించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్‌కు చెందిన 12 బృందాలను రంగంలోకి దిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని పాఠశాలలను గురువారం మూసివేయాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) విద్యాశాఖ నిర్ణయించింది.ఢిల్లీలో వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సివిల్ లైన్స్ జోన్ లోని లోతట్టు ప్రాంతాల్లోని 10 పాఠశాలలు, షహదారా సౌత్ జోన్ లోని ఆరు పాఠశాలలు, షహదారా నార్త్ జోన్ లోని ఒక పాఠశాలను మూసివేయాలని ఎంసీడీ విద్యాశాఖ నిర్ణయించింది. ఈ పాఠశాలల విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు నిర్వహించనున్నారు.. ఢిల్లీ ప్రభుత్వం నది కరకట్టలను బలోపేతం చేస్తోందని, వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను ఖాళీ చేయిస్తోందని రెవెన్యూ మంత్రి అతిషి చెప్పారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ హెచ్చరికలు జారీ చేసింది.యమునా నదిలో వరద పరిస్థితి కారణంగా ప్రజలు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్ 1077ను సంప్రదించాలని అథారిటీ జారీ చేసిన సలహాలో పేర్కొందియమునా నది నీటి మట్టం రాత్రి 206 మీటర్ల మార్కును దాటింది, వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రోడ్డు అండ్ రైలు రాకపోకల కోసం పాత రైల్వే వంతెనను మూసివేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియాకు తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఢిల్లీలో యమునా నది నీటిమట్టం అనూహ్యంగా పెరగడానికి పూడిక పేరుకుపోవడం, నదీ గర్భం పెరగడమే కారణమని దక్షిణాసియా నెట్ వర్క్ ఆన్ డ్యామ్స్, రివర్స్, పీపుల్ (ఎస్ఏఎన్ఆర్పీ) అసిస్టెంట్ కోఆర్డినేటర్ భీమ్ సింగ్ రావత్ తెలిపారు. వజీరాబాద్ నుంచి ఓఖ్లా వరకు 22 కిలోమీటర్ల పొడవునా పూడికతీత, 20కి పైగా వంతెనలు, మూడు బ్యారేజీలు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయి.ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నదిలో నీటిమట్టం పెరిగింది. వాయవ్య భారతంలో వారాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# ఆగస్టు నుంచి యంత్రాంగమంతా ఇక్కడే

హైదరాబాద్, జూలై 13,::తెలంగాణ బీజేపీ వ్యూహాత్మకంగా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకుంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు, పార్టీలో కొత్తగా కొంత మందికి పదవులు ఇచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో యాక్టివ్ అయ్యేందుకు కార్యాచరణ రెడీ చేసుకుంది. ల బీఆర్ఎస్ ఢీ అంటే ఢీ అనేలా ఉన్న బీజేపీకి మునుపటి పరిస్థితులు తీసుకురావడానికి రెడీ అయ్యారు. ఇందు కోసం అగ్రనాయకత్వం కూడా రంగంలోకి దిగిందని చెబుతున్నారు. కేసీఆర్‌ను ఎట్టి పరిస్థితుల్లో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రానివ్వకూడదని రాష్ట్ర, కేంద్ర బీజేపీ నాయకత్వం చేయాల్సిన ప్రయత్నాలు చేస్తోంది. బీఆర్ఎస్–బీజేపీ మధ్య ఎలాంటి సత్సంబంధాలు లేని నిరూపించాలని అనుకుంటున్నారు. జనాల్లోకి మరింత దూసుకెళ్లి.. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు వైఫల్యాలను ఎండగట్టాలని గట్టిగానే డిసైడ్ అయ్యారు. జూన్–15న ఖమ్మంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మించి భారీ బహిరంగ సభ నిర్వహించాలని భావించింది అధిష్టానం. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సభ జరగలేదు. జూలై–29న అదే ఖమ్మం గడ్డపై సభ నిర్వహించాలని ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారు. ఆగస్ట్–15 తర్వాత తెలంగాణలో బీజేపీ పాలిత రాష్ట్రాల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పర్యటించనున్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో 119 మంది ఎమ్మెల్యేలు పర్యటించబోతున్నట్లు రాష్ట్ర బీజేపీ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే.. ఈ పర్యటన చాలా వ్యూహాత్మకంగా ఉంటుందని స్పష్టమవుతోంది. ఎందుకంటే.. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలను ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరించాలని బీజేపీ నిర్ణయించింది. ఆ డేటాతో నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు పర్యటించినప్పుడు ఆయా బీఆర్ఎస్ నేత చిట్టా తీయబోతున్నారు కమలనాథులు. ఇలా వారి ఆస్తులు, అవినీతిని ప్రజల ముందు ఉంచితే ఎవర్ని నమ్మాలనేదానిపై ఓ నిర్ణయానికొస్తారని బీజేపీ నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. అటు అమిత్ షా పర్యటన, ఇటు వరుసగా 119 మంది ఎమ్మెల్యేల పర్యటనతో పక్కా వ్యూహంతోనే అగ్రనాయకత్వం రాష్ట్రంలోకి అడుగుపెడుతోంది. బీజేపీ వచ్చే ముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు వస్తాయన్న ఓ ప్రచారం ఉంది. ఇక్కడా అది జరుగుతుదంని ఎవరూ ఊహించని విధంగా పరిణామాలు ఉంటాయని చెబుతున్నారు. అవి ప్రారంభమైన తర్వాత చేరికలు కూడా పెరుగుతాయని అంటున్నారు. పార్టీలో వలసులు ఉంటాయని జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు అసంతృప్త నేతలను బుజ్జగించేందుకు ఎమ్మెల్యే, ఎన్నికల కమిటి చైర్మన్ ఈటల రాజేందర్ ప్రయత్నిస్తున్నారు.

# 60 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు



హైదరాబాద్, జూలై 13,:రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం పంటకు సంబంధించి చాలా మంది పంటలు వేసేందుకు వెనకాముందు అవుతున్నారు. కొందరు ఇప్పటికే మొక్కజొన్న, పత్తి వేయగా.. మొక్కలు మొలవడం లేదు. ఈ పంటలకు ఇదే నెల అత్యంత కీలకం కావడం, 60 శాతానికి పైగా మండలాల్లో వర్షాలు లేక సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల రాకే ఆలస్యమైంది. తర్వాత కూడా అడపాదడపా కొద్దిపాటి వర్షాలు మాత్రమే కురిశాయి. ఆ తర్వాత నుంచి వానలు లేవు. దీంతో ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఒకటికి రెండు సార్లు విత్తనాలు వేసినా అవి మొలకెత్తకపోవడంతో నష్టపోతున్నారు. అధిక విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసిన రైతులు రోజూ వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలోనే రానున్న వారం పది రోజులు రైతులకు అత్యంత కీలకం కాబోతున్నాయి. తెలంగాణలో 23 జిల్లాల్లో కురవాల్సిన వానకంటే తక్కువగా కురవగా.. పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. ఆ పది జిల్లాల్లోనూ కొన్ని మండలాల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. మొత్తం 612 మండలాలకు గాను.. 376 మండలాల్లో వర్షపాతం నమోదు అయింది. ఇందులో 39 మండలాల్లో లోటు అతి తీవ్రంగా ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. కురవాల్సిన వర్షం కంటే 20 నుంచి 59 శాతం వరకు తక్కువ పడితే లోటు గాను 60 నుంచి 99 శాతం వరకు తక్కువ కురిస్తే తీవ్రమైన లోటుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి జులై 11వ తేదీ వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 197.5 మి.మీ కాగా, 150.4 మి.మీ కురిసింది. దీని ప్రకారం చూస్తే రాష్ట్రం మొత్తం మీద లోటు 24 శాతం మాత్రమే. కానీ మండలాల వారీగా చూసినప్పుడు 60 శాతానికి పైగా మండలాల్లో లోటు, ఎక్కువ లోటు ఉండడం ఆందోళన కల్గిస్తోంది. రాష్ట్రంలో వార్షిక సాధారణ వర్షపాతం 919 మి.మీ కాగా.. వానా కాలంలోనే 738.6 మి.మీ కురవాల్సి ఉంది. కీలకమైన జులైలో సాధారణ వర్షపాతం 229.1 మి.మీ కాగా ఇప్పటి వరకు 77.8 మి.మీ పడింది. వాస్తవానికి 11వ తేదీ వరకు కురవాల్సింది 68.1 మి.మీ మాత్రమే. ఇలా చూసినప్పుడు 14 శాతం అధికంగా కురిసినట్లే. జిల్లాలు మండలాల వారీగా చూసినప్పుడు అత్యధిక శాతం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది జులైలో 11వ తేదీ నాటికి 245.1 మి.మీ వర్షపాతం నమోదు అయింది. దీంతో పోలిస్తే ఈ ఏడాది 68 శాతం తక్కువ వర్షం కురిసింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ నివేదిక ప్రకారం ఎక్కువ జిల్లాల్లో లోటు 20 నుంచి 30 శాతం మాత్రమే ఉంది. కానీ ఈ జిల్లాల్లో మండలాల వారీగా పరిశీలించినప్పుడు తీవ్రత అధికంగా ఉంది. అలాగే కొత్తగూడెం జిల్లాలో 31 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. కానీ ఆ జిల్లాలోని పినపాక, కరకగూడెం, మణుగూరు, చర్ల, గుండాల మండలాల్లో 55 నుంచి 64 శాతం వరకు వర్షపాతం లోటు నమోదు అయింది. మహబూబాబాద్ జిల్లాలో 37 శాతం లోటు ఉంది. కానీ కొత్తగూడ, గూడూరు, బయ్యారం, ఇంగుర్తి, నరసింహులుపేట, కురవి మండలాల్లో 60 శాతం వరకు లోటు ఉంది. నిర్మల్ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైంది. బాసర మండలంలో 64 శాతం లోటు ఉంది. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, సూర్యాపేట, మహబూబ్ నగర్ ఇలా పలు జిల్లాల్లో ఎక్కువ మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి . అత్యధికంగా ఖమ్మం జిల్లాలో ఎక్కువ లోటు ఉండడంతో పాటు అత్యధిక మండలాల్లో 50 నుంచి 80 శాతం వరకు లోటు ఉంది. కొన్ని జిల్లాల్లోని పలు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయింది. వికారాబాద్ జిల్లాలో 6 మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ నమోదు అయింది. నారాయణ పేట, రంగారెడ్డి తదితర జిల్లాల్లో కొన్ని మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## విజయవంతంగా ఆర్వీఎఫ్ 10వ ఆవిర్భావ వారోత్సవాలు



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి:రాయలసీమ ప్రాంత విద్యార్థుల , యువకుల సమస్యలపై , సీమ హక్కులకై , ఉపాధి , ఉద్యోగాల కోసం , ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే లక్ష్యంగా పోరు బాట సాగిస్తున్న ఆర్వీఎఫ్ రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆర్వీఎఫ్ 10వ ఆవిర్భావ వారోత్సవాలను కర్నూలులోని శ్రీమేధ కళాశాలలో ఆర్వీఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్వర్యంలో ఆర్వీఎఫ్ రాష్ట్ర నేతలు విద్యార్థినీలతో కేక్ కట్ చేశారు.అనంతరం విద్యార్థినీలకు ఆర్వీఎఫ్ ఆశయాలు వివరించారు.ఈ సందర్భంగా ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు దామోదరం నాగన్న మాట్లాడుతూరాయలసీమ అస్థిత్వం కోసం , ఆత్మగౌరవం కోసం , సీమ హక్కులకై , వెనుకబాటు తనంపై పోరుబాట సాగించేందుకు 2014 సంవత్సరం జూలై 13 తేదీన నంద్యాల జిల్లా కేంద్రం నంద్యాలలో ఆర్వీఎఫ్ ఆవిర్భవించిందని , ఈ 9 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలపై పోరాటం చేయడం జరిగింది. ఎన్నో సమస్యల పరిష్కారానికై ఆర్వీఎఫ్ నడుం బిగించింది. రాయలసీమ జిల్లాలలో బలమైన ఉధ్యమం నడిపిన ఆర్వీఎఫ్. నాలుగు జిల్లాలలో ఎప్పటికప్పుడు విద్యార్థి , ప్రజా సమస్యలపై పోరుబాట సాగిస్తుంది. ఈ ఆవిర్భావ వారోత్సవాలు సీమ నాలుగు జిల్లాలలో నిర్వహించి నూతన కమిటీలు వేయనున్నట్లు రవీంద్రనాథ్ , నాగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎఫ్ మాజీ కర్నూలు జిల్లా కార్యదర్శి బాలరాజు , కర్నూలు నగర నేతలు సురేంద్ర , ప్రకాష్ , శ్వేత , సాయి ప్రియ , తులసి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సహస్ర ఘట్టాభిషేకం



వేదాద్రి జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి: వేదాద్రిలో నె లకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సకల జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రసిద్ధి చెంది న పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న, శ్రీ యోగానంద లక్ష్మీ నరసిం హ స్వామి వారి దేవస్థానము నందు నెలకొనియున్న క్షేత్రపాలక శ్రీ పార్వతి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వా రి దేవాలయము నందు లోకకళ్యాణార్థం, సకల జను లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీ పార్వతీ సమేత విశ్వేశ్వర స్వా మి వారికీ స్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సం.ర ఆషాడ బహుళ ఏకాదశి గురువారం నుండి దేవస్థాన అర్చకులు, సిబ్బంది మరియు భక్తుల సహాయ సహకారములతో, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ఇం దిరాదత్తు అధ్వర్యంలో దేవస్థాన కార్యనిర్వహ ణాధి కారిణి శ్రీమతి శిరిపరపు హేమలత దేవి పర్యవేక్షణ లో వైభవంగా "సహస్ర ఘట్టాభిషేకము జరిపారుఈ కార్యకముములో వేదాద్రి గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి స్కూల్ ఎత్తివేత పై జిల్లా కలెక్టర్ స్పందించాలి: కర్నాకుల డిమాండ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :వేలకు వేలు వసూలు చేస్తూ, పిల్లల



జీవితాలతో ఆటలు ఆడుతున్న జగ్గంపేట రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు .గురువారం నాడు జగ్గంపేట మండలం రామవరం గ్రామం రంగవల్లి నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కార్పొరేట్ స్కూల్ గా పేరు చెప్పుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి, మారుస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు .జగ్గంపేటలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు చదువుతుండగా ఆ తరగతులను ఎత్తివేస్తున్నట్టు ఎవరికీ తెలియకుండా చర్యలు తీసుకోవడం చాలా దారుణం అన్నారు .ఈ విషయంలో తల్లిదండ్రులు ఏమీ చేయలేని అయోమయ పరిస్థితిలో పడిపోయారని ,పిల్లలను ఏ స్కూల్లో జాయిన్ చేయాలో తెలియక, వేరే స్కూలుకి జాయినింగ్ చేస్తుంటే అధిక మొత్తంలో కార్పొరేట్ స్కూల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ పై, యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకుని, తిరిగి నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో %ూ×ఖీఖ% జిల్లా ఉపాధ్యక్షులు అంజిబాబు, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, రంగవల్లి నగర్ నాయకులు సోమరాజు, %ూాెౌ% స్త్రీ విముక్తి నాయకులు దేవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వీజీఆర్‌కు అరుదైన నాటా పురస్కారం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల అమెరికాలోని డల్లాస్ నగరంలో అత్యంత వైభవంగా జరిగిన నాటా-2023 వేడుకల్లో విజయవాడ నగరానికి చెందిన ప్రముఖ మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ కె.వేణుగోపాలరెడ్డి (వీజీఆర్)కు అరుదైన నాటా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా గురువారంనాడు మొగల్రాజపురంలోని డాక్టర్ వీజీఆర్ డయాబెటిస్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వీజీఆర్ మాట్లాడుతూ, గడచిన 17సంవత్సరాలకుపైగా మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటివరకు దాదాపు 10లక్షల మంది పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా వ్యాస రచన పోటీలు నిర్వహించడం ద్వారా మధుమేహ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించామని చెప్పారు. నవంబరు 14 వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి 4వేలకు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ఇప్పటికీ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి నియంత్రణ కోసం తెలుగు, ఇంగ్లీషు భాషల్లో డాక్టర్ వీజీఆర్ డయాబెటీస్ అట్లాస్ పేరిట ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించినందుకు డాక్టర్ వీజీఆర్‌ను తెలుగు రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించి వాటికి ముందు మాటను కూడా రాయడం జరిగిందని చెప్పారు. వీజీఆర్ ట్రస్టు నుంచి ఇప్పటివరకు దాదాపు 8లక్షల పుస్తకాలను వివిధ వర్గాల ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని పేర్కొన్నారు. నాటా వేడుకల్లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నడుమ నాటా పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణ కోసం డాక్టర్ వీజీఆర్ చేసిన సేవలకు గాను నాటా పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పర్యావరణంపై ఉన్న మక్కువతో దాదాపు 40వేల మొక్కలను కడియం నర్సరీ నుంచి తీసుకువచ్చి 25గ్రామాల ప్రజలకు, హాస్పటల్‌కి వచ్చే రోగులకు ఉచితంగా అందజేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబరు 14న వరల్డ్ డయాబెటిస్ సందర్భంగా వీజీఆర్ డయాబెటిస్ అట్లాస్ బుక్‌ను హిందీ భాషలో ఆవిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాటా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా నగరానికి చెందిన పలువురు వైద్య ప్రముఖులు డాక్టర్ వీజీఆర్‌కు అభినందనలు తెలిపారు.

# డిజిటల్ విద్య ద్వారా సాంకేతికను జోడించి, ఆధునిక పద్ధతుల్లో బోధించండి..

## జిల్లా డీఈవో తాహేరా సుల్తానా..!





పెడన, జులై 13 ప్రజాపాలన :,డిజిటల్ విద్య ద్వారా సాంకేతికను జోడించి ఆధునిక పద్ధతిలో విద్యాబోధన చేయాలన్నది జగనన్న ప్రభుత్వ లక్ష్యమని కృష్ణా జిల్లా డీఈఓ తాహేరా సుల్తానా అన్నారు. పెడన మండలం నందమూరు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధ, గురువారాలు ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యలో సాంకేతికను అందించే ప్రక్రియపై జరుగుతున్న శిక్షణా తరగతులను తాహేరా సుల్తానా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో తాము నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు నేర్పితే శిక్షణ యొక్క లక్ష్యం నెరవేడుతుందన్నారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల లో పనిచేస్తున్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు జులై 3 నుండి 15 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు అంతరాయం లేకుండా ఒక్కొక్క స్పెల్ కు రెండు రోజులు చొప్పున 5 స్పెల్ లలో జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, స్మార్ట్ టీవీ బై జూసు వినియోగం మరియు ఈ-కంటెంట్ పై జరగనున్నదని డిఇఓ తెలిపారు. దశలవారీగా జరిగే ఈ శిక్షణలో భాగంగా జిల్లాలోని మచిలీపట్నం కంకిపాడు, బాపులపాడు పెదపారుపూడి, మండలాల నుండి దాదాపు 900 మంది ఉపాధ్యాయులు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో దశల వారీగా శిక్షణలో పాల్గొంటున్నట్లు డీఈవో తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణార్థులను ఉద్దేశించి డి .ఈ. ఓ ,తాహేరా సుల్తానా, బందరు, గుడివాడ డివిజన్లో ఉప విద్యాశాఖ అధికారి యు. వి సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా బోధనలో విప్లవాత్మకమైన మార్పులు ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమలోని నైపుణ్యాలకు పదును పెట్టి నూతన ఒరవడితో విద్యాబోధనకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో విద్యార్థినీ విద్యార్థులకు అందించి డిజిటల్ శిక్షణ లో సాంకేతికను జోడించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం డిజిటల్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తాహేరా సుల్తానా అన్నారు. ఇందులో భాగంగా నాడు నేడు ఫేస్ వన్ కింద 15,715 పాఠశాలల్లో 30,213 ఐ.ఎఫ్.పి.లు, 10,038 స్మార్ట్ టి.విలు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు దాదాపు 5,18,000 కంటెంట్ గల ట్యాబులు పంపిణీ చేశారన్నారు. ఉపాధ్యాయులు వీటిని ఉపయోగించి వారి సాంకేతికను జోడించి నూతన పద్ధతులతో బోధనకు శ్రీకారం చుట్టాలని డిఈవో పిలుపు ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాధ శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ కే కుమార్ బాబు, హెచ్ ఓ డి ఎస్ వి సి గుప్తా, పెడన మండల విద్యాశాఖ అధికారి 2 , హరినాధ బాబు శిక్షణార్థులైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి అతలాకుతలమైన బందరు..! జనజీవనం స్తంభన..! ప్రధాన రహదారులన్నీ జలమయం..!



మచిలీపట్నం జూలై 13 . ప్రజాపాలన: గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి బందరు నగరం చిగురుటాకులా వణికింది. రోజువారీ కార్యక్రమాలు చేసుకునే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారులన్నీ డ్రైనేజీలను తలపించాయి. ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో మోటార్ సైకిళ్ళు, ఆటోలు కదలక మొరాయించాయి. జిల్లా కోర్టు సెంటర్లో పాల ప్యాకెట్లు కూడా వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. ఏ వీధి చూసినా మోకాలి లోతు నీళ్లతో ఉండడం వల్ల ప్రజా జీవనం స్తంభించింది. ప్రధాన రహదారి అయిన లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి రేవతి టాకీస్ సెంటర్ వరకు మోకాలి లోతులో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలెవ్వరూ బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ వర్షపు నీటికి తోడు డ్రైన్స్ లో ఉన్న మురుగునీరు కూడా రహదారులపై పొంగి ప్రవహించాయి. ప్రధాన రహదారులే ఇలా ఉంటే, పల్లపు ప్రాంతాలైన ఈడేపల్లి, నారాయణపురం, నిజాంపేట, గానుగ కొట్టు సెంటర్, తదితర తదితర ప్రాంతాలన్నీ వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. మోకాలి లోతు నీరు ప్రవహించడం వల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్కడి బళ్ళు అక్కడే మొరాయించాయి. దాదాపు ఐదారు గంటలపాటు వర్షపు నీరు ప్రధాన రహదారులపై పొంగి ప్రవహించాయి. ఉదయం నుండి వాతావరణం చల్లగా ఉండడంవల్ల చిరు వ్యాపారులు వ్యాపారాలు నడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బట్టల దుకాణాలు, ప్రధాన మార్కెట్ కూడా బోసి పోయి కనిపించింది. కాస్త వర్షం వస్తే చాలు, బందరు ప్రజల బాధలు వర్ణనాతీతం. వర్షం తగ్గాక , పల్లపు ప్రాంతాల్లో సైతం మురుగునీరు ప్రవహించడం వల్ల దోమలు బెడద ఎక్కువై డెంగ్యూ , మలేరియా జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది. నగరపాలక సంస్థ అధికారులు వర్షం తగ్గిన వెంటనే డ్రైయిన్లలో ఉన్న మురుగుని తోడించి, ఎక్కడికక్కడ బ్లీచింగ్ కొట్టించి ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## గిలకలదిండి మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవంతంగా ముగిసిన సాగర కవచ్ మాక్ డ్రిల్




మచిలీపట్నం జూలై 13 . ప్రజాపాలన: కృష్ణ జిల్లా ఎస్పి పి. జాషువా ఆధ్వర్యంలో బందర్ ఏ ఆర్ డి ఎస్ పి కె.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో గిలకలదిండి మెరైన్ సిఐ ఎం. శ్యామ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సాగర్ కవచ్ తీరప్రాంత రక్షణ భద్రత మాక్ డ్రిల్ లో భాగంగా మచిలీపట్నం తీరప్రాంతంలో మరియు పట్టణం లోని బస్టాండ్, రైల్వే స్టేషన్, బెల్ కంపెనీ, రాడర్ కేంద్రం, లైట్ హౌస్, భరత్ సాల్ట్ ఫ్యాక్టరీ ప్రాంతంలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన గిలకలదిండి మెరైన్ పోలీస్ మరియు బందర్ పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్, తీరప్రాంతముల ద్వారా ఉగ్ర ముకలు దేశంలోకి ప్రవేశించి పట్టణంలో వున్నా ప్రముఖ ప్రదేశాలపై దాడి చేసే అవకాశాలు ఉన్నందున తీరప్రాంత గస్తీ నీ మరియు పట్టణ భద్రతను పరిశీలించేందుకు సాగర్ కవచ్ మాక్ డ్రిల్ లో భాగంగా ఇండియన్ నేవీ,కోస్ట్ గార్డ్,కోస్టల్ సెక్యూరిటీ విభాగాలు మరియు కృష్ణ జిల్లా లా అండ్ ఆర్డర్ పోలీస్ లు సాగర్ కావచ్ బందోబస్తు లో పాల్గొన్నారు. ఉన్నతాధికారుల సూచనలు మరియు సలహాలు పాటించి ముష్కర మూకల ప్రవేశం జరగకుండా సాగర్ కావచ్ బందోబస్తు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది, ఈ సాగర్ కవచ్ మాక్ డ్రిల్ కు జిల్లా నోడల్ అధికారిగా బందర్ ఏ ఆర్ డి ఎస్ పి కె. వెంకటేశ్వర రావు మరియు గిలకలదిండి మెరైన్ సీఐ ఎం.శ్యామ్ కుమార్ మరియు పట్టణంలో వున్నా లా అండ్ ఆర్డర్ అధికారులు మేరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ బస్సుకి తృటిలో తప్పిన ప్రమాదం



ఎన్టీఆర్ జిల్లా, ప్రజా పాలన ప్రతినిధి: తిరువూరు మండలం చిట్టెల గ్రామ వంతెన వద్ద అదుపుతప్పి రోడ్డు ప్రక్కకు వెళ్లిన నాగార్జున స్కూల్ బస్సు.40 మందికి పైన పిల్లలు బస్సులో వున్నారు. పిల్లలు అందరూ క్షేమంగా వున్నారు.ఇలా రోజు ఎదో ఒకచోట ఇలా స్కూల్ బస్సులు ప్రమాద అంచులు దాకా వెళ్లి వస్తున్నాయి.ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే అందులో ఉన్న పిల్లలు పరిస్థితి ఏంటి!.రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులు ఫిట్నెస్గా ఉన్నాయా లేవా అని తనిఖీలు చేపట్టారా లేదా?ఏదైనా జరగరాని ప్రమాదం జరిగి పిల్లలకు ఏమైనా అయితే రవాణా శాఖ అధికారులు బాధ్యత తీసుకుంటారా లేకపోతే స్కూల్ యాజమాన్యం వాళ్ళు బాధ్యత తీసుకుంటారా.ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి తిరువూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రయివేట్ పాఠశాలల బస్సులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠం శెట్టి సూర్యచంద్రను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కిర్లంపూడి జులై 13: జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర తండ్రి నారాయణమూర్తి (చిట్టిబాబు) ఇటీవలే మరణించడంతో సూర్యచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముందుగా నారాయణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, కర్నాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజులు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, బూరుగుపూడిఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ మురా సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మధిరలో విచ్చలవిడిగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అధికారులు అరికట్టాలి: బెజవాడ రవి



మధిర జూలై 13 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోమధిరలో గంజాయి అమ్మే వారిని చట్టపరంగా శిక్షించాలి, మత్తు పదార్థాలకు బానిసలైన యువతకు అధికారులు అవగాహన కార్యక్రమాలు కల్పించాలి. బెజవాడ రవి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్.మధిర పట్టణంలో గత కొంత కాలంగా గంజాయిని విచ్చలవిడిగా వాడుతూ మత్తులో యువత జోగుతుందని కొందరు స్వార్ధపరులు ఆర్ధికంగా బలపడటానికి మధిర కేంద్రంగా చేసుకొని ఇటువంటి నీచకార్యక్రమాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై మండల మరియు పోలీసు అధికారులు కఠినంగా చర్యలు చేపట్టాలని బెజవాడ రవి డిమాండ్ చేశారుదీనితో పాటుగా మధిరలో ఇంకొక దరిద్రంతో యువత చెడిపోతున్నారని అందుకు నిదర్శనమే మధిర నడి బొడ్డు లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్కు కూతవేటు దూరంలో నిత్యం రాద్దిగా వుండే కరెంటు బిల్లులు వసూలు కేంద్రం దగ్గరలో గిరిజన బాలుర వసతి గృహం పక్కనే ఎన్ఎస్పి ఆఫీస్ ప్రక్కన గతకొంత కాలంగా విచ్చలవిడి వ్యభిచారం జరుగుతున్నట్లుగా ఆ ప్రాంతానికి సంభందించిన ప్రజల విన్నపంతో ఆ ప్రాంతాన్ని వెళ్లి పరిశీలించగా కొన్ని వందల కండోమ్ లు ఆ ప్రాంతంలో ఉండటం చూస్తుంటే ఈ ప్రాంతంలో పగలు రేయి తేడా లేకుండా విచ్చలవిడిగా కొందరు మహిళలు, మరియి హిజ్రాలు ఈ సంఘటనలకు పాల్పడుతున్నారని అక్కడి కరెంటు బిల్లులు కట్టడానికి వచ్చిన వాళ్ళు, అక్కడ పని చేసే సిబ్బంది తమకు చెప్పారని బెజవాడ రవి అన్నారు.ఇప్పటికైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగటానికి తావుకలిగించే పాడుబడిన కట్టడాలను ఎన్ఎస్పి మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో పూర్తిగా తొలగించాలని అలాగే ఇటువంటి మరుగు ప్రదేశాలు మధిరలో ఎక్కడఉన్నాయో గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టి చెడు వ్యసనాలకు యువత బలికాకుండా, చెడుమార్గాలు పట్టకుండా అధికారులు చొరవ చూపాలని దానికి సిపిఐ పూర్తిగా మద్దతు ఇస్తుందని బెజవాడ రవి తెలిపారు. వీటితోపాటుగా మధిర లో యువత మత్తుతో అనేక నేరాలకు పాల్పడుతున్నారని , పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయం జోరుగా సాగుతుందని గంజాయిని అమ్మే వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకొని, గంజాయి కి మత్తు పదార్థాలకు బానిసలైన యువతకు కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టవలసిందిగా బెజవాడ రవి అధికారులను కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మధిర జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బి ఆర్ ఎస్ పార్టీ మధిర ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను సబ్ స్టేషన్ దగ్గర దగ్ధం చేయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పా ర్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు వెంకటేశ్వరావు అరిగి శ్రీనివాస్ కృష్ణ వార్డ్ కౌన్సిలర్లు అప్పారావు బి ఆర్ ఎస్ పార్టీ మధిర అర్బన్ మండలం అధ్యక్షులు మరియు కార్యదర్శి కౌన్సిలర్స్ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు



ఇబ్రహింపట్నం జూలై తేది 13 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 8వ రోజు సందర్భంగా కండ్లకు గంతులు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ కార్మికుల సమ్మె చేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం దిగి రావడం లేదని ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉదృతమైన పోరాటం చేస్తామని, గ్రామపంచాయతీ సిబ్బందితో అనేక బహుమతులు తీసుకుంటున్న అధికారులకు, ఈ సమ్మెతో గ్రామాలను కూడా చెత్తాచెదారంతో దుర్గంధ వాసనాతో తయారు అవుతాయని, అందుకే ప్రభుత్వం దిగివచ్చి కార్మిక నాయకులతో చర్చ జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, సిఐటియు నాయకులు కనకయ్య, బురుగుల ప్రభాకర్ గుండె శివకుమార్, మహేష్ నాగేంద్ర, కార్మికులు లింగం మహంకాళి అంజయ్య మల్లయ్య వెంకటమ్మ లక్ష్మమ్మ కవిత యాదమ్మ శోబమ్మ బాలయ్య పాల్గొన్నారు . ఈ. నరసింహ సిఐటియు జిల్లా నాయకులు

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

### ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు, నియామకాలు చేపట్టాలి



మధిర రూరల్ జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఉపాధ్యాయులు బదిలీలు నియామకాలు ప్రమోషన్ వెంటనే చేపట్టాలని సిపిఎస్ రద్దు,పండిట్,పి ఈ టి అప్ గ్రేడేషన్, నూతనపిఆర్సి కమిషన్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పి ఆర్ పి యు టి ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు.పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యం లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నాయకులుప్రభుత్వ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వం ఖాళీలు భర్తీ చేయకపోవడం,కనీసం విద్యావలంటీర్లను కూడా భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన కుంటుపడుతుండటం తో పేద విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని,తక్షణమే ఉపాధ్యాయ పదోన్నతులు ,నియామకాల ద్వారా ఖాళీ పోస్టులు ను భర్తీ చేయాలని ,ఉపాధ్యాయ బదిలీలపై కోర్ట్ స్టే ఎత్తి వేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యం లో ఈ రోజు 2023 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారులి.సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు పాల్గొని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నుద్దేశించి ప్రసంగించారు.మండలం లో ఈ రోజు మల్లారం,జాలిముడి,వంగవీడు,సిరిపురం,ఆత్కూర్,మాటూరు,మర్లపాడు తదితర పాఠశాలలను సందర్శించి సంఘ సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు లిమండల అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు సిహెచ్ వి.రవికుమార్, జి.కిరణ్ కుమార్ తెలిపారు. లిసభ్యత్వ నమోదు కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు ఎల్.మోహన్ రెడ్డి, ఎస్.కె.మదార్,జిల్లా బాద్యులు ఆర్ బ్రహ్మారెడ్డి ,కొమ్ము.శ్రీనివాసరావు నాయకులు పిల్లి.నరసింహారావు,.శాంతబాబు సిహెచ సత్యనారాయణరెడ్డి,సంగారావు,తెల్లమేకల.శ్రీనివాసరావు,.బాబు రాజా,కోట.వెంకట్, .పోలె.సుధాకర్ పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర రూరల్ జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోపలు వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కలి కి సిఫార్సు చేసుకోగా.. ఈరోజు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరు అయిన చెక్కులను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురం శెట్టి కిషోర్లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగింది..లబ్ధిదారుల కె.గురవయ్య – మడుపల్లిలి 27,000 రూపాయలుజీ. రావిరాజు – రొంపిమల్లలి 37,500 రూపాయలుఅవునూరి ఆశోక్ కుమార్లి –మధిర 31,500 రూపాయలు వీరికి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదార బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు లికర్నాటి రామారావు ,పారుపల్లి విజయ్ కుమార్, కోట నాగరాజు కోట దేవిడ్ మోదుగు బాబు ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రిలి మొదలగు వారు పాల్గొన్నారు.

## 8 రోజులైనా గ్రామపంచాయతీ కార్మికుల సమస్య: సిఐటియు






ఇబ్రహింపట్నం జూలై తేది 13 ప్రజాపాలన ప్రతినిధి: 8వరోజు గ్రామ పంచాయతీ ఉ ద్యోగుల కార్మికుల సమ్మె సందర్భంగా యాచారం మండల కార్యాలయం నుంచి యాచారం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలదండ వేసి కార్మిక కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.లి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్లసమ్మె 8వరోజు చేరుకుంది. యాచారం మండలం కార్యాలయం నుంచి యాచారం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఉన్న ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాన్ని అధికారులను ప్రజాప్రతినిధులను గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా వారికి కనువిప్పు కలిగించు అంబేద్కర అని వినతిపత్రం సమర్పించారు గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు.కార్మికులు సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని వారన్నారు.కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రభుత్వం ప్రకటించేంతవరకు ఈ యొక్క సమ్మె కొనసాగుతుంది కార్మికులు విధినిర్వహణలో చనిపోతే వారికి ప్రమాద బీమా 10 లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చి,అలాగే కార్మికులకు మీద గుదిబండగా తీసుకువచ్చినటువంటి మాయదారి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజులు నుండి కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కార్మికుల డిమాండ్లు పరిష్కారమయ్యే దిశగా ఆలోచించకుండా నిరంకుశంగా విధులకు హాజరుకండి అని అధికారులతో భయపెట్టడం మానుకోవాలి సమస్యలు పరిష్కారమే అయ్యేవరకుసమ్మెను విరమించేది లేదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నరేందర్ కృష్ణ లింగం రవి పరమేష్ లింగం శరణం జగన్ వెంకటేష్ పెంటయ్య జంగయ్య బుగ్గ రాములు గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానవ హక్కుల అవగాహన సదస్సు



మధిర రూరల్ జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వెలుగు సమైఖ్య కార్యాలయం నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించు మానవ హక్కుల, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సిలార్ సాహెబ్ పాల్గొని మనం జీవించే స్వేచ్ఛ , సామాజిక, మత, హక్కు మహిళలు కల్గిఉన్న ప్రత్యేకమైన హక్కుల గురించి హక్కులపై అవగాహన కలిగించారు. కార్యక్రమానికి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ మెప్మ ఉపేంద్రమ్మ , హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ మైల నిస్సి ఖమ్మం డిస్టిక్ అడ్వైజర్ యశోద మదిర డివిజన్ ప్రెసిడెంట్ కోట వెంకట్ వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు. సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని ఇచ్చిన హ్యూమన్ రైట్స్ పౌండేషన్ వారిని అభినందించారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ని ఘనంగా సత్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు




మధిర జూలై 13 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గా లివసంత కుమార్లి నూతనంగా నియమింపబడి విచ్చేసిన సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ వసంత్ కుమార్ ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లిభూక్య రాంబాబు, దర్శి కృష్ణ, త్యాగం సుధాకర్ రెడ్డి మొదలవారు పాల్గొన్నారు

## సెటిలర్ లకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి: కాట్రగడ్డ ప్రసూన



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ లో స్థిర పడిన వాళ్లకు రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ సెటిలర్స్ ఫోరమ్ కన్వీనర్ కాట్రగడ్డ ప్రసూన అన్ని పార్టీ లను డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికలలో 40 ఎం ఎల్ ఎ సీట్లు, ఒక ఉప ముఖ్యమంత్రి పదవి సెటిలర్ లకు కేటాయించాలని ఆమె అన్ని పార్టీ లను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సెటిలర్ లు ఉన్నారని,50 కి పైగా సీట్లను సెటిలర్ లు ప్రభావితం చేస్తామన్నారు. మేము తెలంగాణలో భాగమని, తాము ఇక్కడి ప్రజలమే అని అన్నారు.సెటిలర్ ల హక్కుల కోసం తెలంగాణ సెటిలర్స్ ఫోరమ్ పోరాటం చేస్తామన్నారు.

## దండు మైలారం గ్రామంలో త్రాగు నీరు సరఫరా చేయాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 13 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం కార్మిక సంఘం అధ్యక్షుడు చీమల మహేశ్వరావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులు గత 8రోజులుగా సమ్మె బాట పట్టటంతో గ్రామాల్లో సరైన సమయంలో త్రాగు సరఫరా చేయక పోవటంతో గ్రామాల్లో ప్రజలు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ లే దగ్గర ఉండి త్రాగు నీరు సరఫరా చేస్తున్నారు దండు మైలారం గ్రామంలో మాత్రం 8రోజుల నుండి త్రాగు నీరు సరఫరా చేసే నాధుడే లేడు అన్నారు. అదికారులకు ఫోన్లు చేసిన సరైన సమాధానం ఇవ్వటం లేదు గ్రామ పంచాయతీ సిబ్బంది ఫోన్ చేస్తే మేము సమ్మెలో ఉన్నాం అని చెపుతున్నారు. దండు మైలారం గ్రామ ప్రజలు త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి దండు మైలారం గ్రామానికి త్రాగు నీరు సరఫరా చేసి ప్రజల దాహం తీర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం అలాగే గ్రామ పంచాయతీ కార్మికులు గత8రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరం కోసం సమ్మె చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కార్మికుల తో కలసి ఉద్యమం వేగవంతం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం.

## ఇసుక మాఫియా ఆగడాలు

### అతివేగంతో ఇసుక ట్రాక్టర్ డీ కొట్టిన ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 13: వనపర్తి జిల్లాలో రోజు రోజుకి ఇసుక మాఫియా ఆగడాలు పెట్రేగి పోతున్నాయి. ప్రశ్నించిన వారిపై దాడులకు వెనుకాడని సంఘటనలు అనేకం. ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో రహదారులపై వెళ్లడంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణం సమీపంలో ఉన్న జాతీయ రహదారి ఆనంద్ భవన్ డాబా దగ్గర అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ బైకును ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గద్వాల జిల్లాకు చెందిన బొచ్చు చిన్న హైదరాబాద్ నుంచి గద్వాల్ కు వెళు తున్న క్రమంలో ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ రాఘవేందర్ అతివేగంతో వచ్చి బైకును డీ కొట్టడంతో చిన్నకు ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు108వాహనంలో క్షత గాత్రున్ని కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## "ఖుషీ" లోని ఆరాధ్య సాంగ్ కి సూపర్ రెస్పాన్స్!




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, స్టార్ హీరోయిన్ సమంత లేడీ లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ ఖుషి. ఈ చిత్రం ను సెప్టెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం నుండి సెకండ్ సింగిల్ ను నిన్న రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ఆరాధ్య పాట రిలీజ్ అయి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ఇప్పటి వరకూ ఈ పట్వేఅక్షం%అ% 5 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు. శివ నిర్వాణ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఇంట్రెస్టింగ్ టైటిల్ తో నాని నెక్ట్స్ మూవీ!

నేచురల్ స్టార్ నాని మరియు గార్జియస్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కొత్త దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం లో ఒక సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. సినిమా టైటిల్‌ను ప్రకటించేందుకు ప్రధాన నటీనటులు ఉన్న అందమైన టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ నేడు తాజాగా విడుదల చేశారు. సింపుల్‌గా, క్యాచీగా సాగే ఈ చిత్రానికి హాయ్ నాన్న అనే టైటిల్‌ను ఖరారు చేసింది చిత్రబృందం. రిలీజ్ చేసిన వీడియో ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. సినిమా ఎమోషనల్ రైడ్‌గా ఉంటుందని వీడియో ను చూస్తే తెలుస్తోంది. హేషామ్ అబ్దుల్ వహాబ్ యొక్క స్కోర్ గ్లింప్స్ ను వేరే లెవెల్ కి తీసుకెళ్ళింది. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మించిన ఈ సినిమాలో బేబీ కియారా ఖన్నా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ చిత్రం 5 భాషల్లో డిసెంబర్ 21, 2023న ప్రపంచవ్యాప్తంగా దియేటర్ల లో విడుదల కానుంది.




## మీర్జాపూర్ బీనా ఆంటీ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్



అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయిన మీర్జాపూర్ రెండు సీజన్ లకు అన్ని భాషల్లో కూడా ఫ్యాన్స్ ఉన్నారు. ఒక మంచి పొలిటికల్ కంటెంట్ ను అడల్ట్ కంటెంట్ తో బూతు డైలాగ్స్ తో మిర్జాపూర్ వెబ్ సిరీస్ లో చూపించారు. మొదటి సీజన్ కి సూపర్ హిట్ టాక్ రావడంతో రెండవ సీజన్ ను తీసుకు వచ్చారు. 2018 లో మొదటి సీజన్ రాగా.. రెండవ సీజన్ గత ఏడాది స్ట్రీమింగ్ అయింది. రెండవ సీజన్ లో కథను ముగించినట్లు గా చూపించారు. దాంతో సీజన్ 3 ఉండక పోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ తాజాగా రసికా దుగల్ అలియాస్ బీనా ఆంటీ మూడవ సీజన్ పై స్పష్టతనిచ్చింది. ఇప్పటికే మూడో మిర్జాపూర్ షూటింగ్ పూర్తి అయినట్లుగా ఆమె పేర్కొంది. మిర్జాపూర్ లో మరీ బోల్డ్ కంటెంట్ లో నటించి విమర్శలు ఎదుర్కొన్న ఈమె మరో వైపు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. బోల్డ్ కంటెంట్ కి పెట్టింది పేరు అన్నట్లుగా నిలిచిన రసికా దుగల్ మూడవ సీజన్ లో కూడా ఏమాత్రం తగ్గకుండా బోల్డ్ సన్నివేశాల్లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. మిర్జాపూర్ సిరీస్ లో భర్తతో పడక సుఖం లేని బీనా ఆంటీ పనివాడి తో అక్రమ సంబంధం పెట్టుకున్న పాత్రలో కనిపించింది. అంతే కాకుండా వారసుడి కోసం మామతో కూడా శృంగారంలో పాల్గొన్న సన్నివేశాల్లో నటించడం ద్వారా ఆ పాత్ర చాలా ఫేమస్ అయింది. అందుకే మీర్జాపూర్ మళ్లీ వస్తుంది అనగానే రసికా దుగల్ పాత్ర గురించి చర్చ జరుగుతోంది. తాజాగా మిర్జాపూర్ సీజన్ 3 డబ్బింగ్ ను ముగించినట్లు పేర్కొంది. ఇప్పటికే షూటింగ్ ముగిసిందని రసికా దుగల్ పేర్కొంది. అంతే కాకుండా మీర్జాపూర్ సీజన్ 3 స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. మొత్తానికి అన్ని భాషల బీనా ఆంటీ ఫ్యాన్స్ కి... మిర్జాపూర్ ఫ్యాన్స్ కి ఇది పెద్ద గుడ్ న్యూస్ అని చెప్పాలి.

## ఎన్టీఆర్ బామ్మర్దికి అండగా మెగా నిర్మాత..




టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ బామ్మర్ది నార్నే నితిన్ హీరోగా తన కెరీర్ ని మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయన మొదటి సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆ సినిమాకి శ్రీశ్రీశ్రీ రాజా వారు అనే పేరును ఖరారు చేశారు. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటోంది. ఈ మూవీ విడుదలకు ముందే ఆయన మరో సినిమాని లైన్ లో పెట్టారు. ఆయన రెండో సినిమాని ఈ రోజు గ్రాండ్ గా లాంచ్ చేశారు. గీతా ఆర్ట్స్ అనుబంధం సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్లో రూపొందనుంది. ప్రముఖ స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ విద్యా కొప్పినీడి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశాన్ని కూడా ఈరోజు చిత్రీకరించారు. కాగా ముహూర్తపు సన్నివేశాన్ని ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్వయంగా క్లాప్ కొట్టగా దిల్ రాజు కెమేరా స్విచ్ ఆన్ చేసి మూవీ ప్రారంభించడం విశేషం. ముహూర్తపు సన్నివేశం అంటే తొలి షాట్ కి డైరెక్టర్ చందూ మెండేటి దర్శకత్వం వహించారు. ఈ మూవీకి అంజిబాబు కంచిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. పక్కా పల్లెటూరు ప్రేమ కథగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓ అందమైన పోస్టర్ ని కూడా విడుదల చేశారు. ఓ దేవాలయం కొబ్బరి చెట్లతో ఈ పోస్టర్ చాలా అందంగా కనపడుతోంది. కాగా ఈ మూవీకి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు.

కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఈ చిత్రానికి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. ఇక త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు. మరి నితిన్ టాలీవుడ్ లో ఎంత వరకు సక్సెస్ అవుతారో తెలియాలంటే కొంతకాలం ఎదురుచూడక తప్పదు.

## రానా - తేజ.. మరో సీనియర్ హీరో



టాలీవుడ్ ఇండస్ట్రీలోని ప్రముఖ నటుల్లో రానా ఒకరు. సోలో హీరోగా వచ్చిన సినిమాలతో పోలిస్తే.. ఆయనకు మల్టీస్టారర్గా చేసిన సినిమాలే భారీ హిట్స్ సాధించాయి. అలాగే మంచి పేరును తెచ్చిపెట్టాయి. అయితే ఇప్పుడాయన మరో మల్టీస్టారర్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం అందింది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయట. దర్శకుడు తేజ.. ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు రెండో కుమారుడు అభిరామ్ను పరిచయం చేస్తూ ఓ సినిమా చేసిన సంగతి తెలిసిందే. 'అహింస' పేరుతో వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఫెయిల్ అయింది. అదే సమయంలో తేజ.. సురేశ్ బాబు పెద్ద కుమారుడు విలక్షణ నటుడు రానా దగ్గుబాటితో 'రాక్షస రాజు' ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాలో మరో హీరోకు ఛాన్స్ ఉందని తెలుస్తోంది. అది మరెవరో కాదు సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ అని ప్రచారం సాగుతోంది. రానా హీరోగా చేస్తుండగా.. మరో కీలక పాత్ర కోసం రాజశేఖర్ను తీసుకున్నేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఇప్పటికే రాజశేఖర్తో చర్చలు జరిపారని.. ఆయన కూడా సుముఖంగానే ఉన్నట్లు తెలిసింది. రాజశేఖర్.. రానా దగ్గుబాటికి అన్నయ్య పాత్రలో కానపడొచ్చని కూడా అంటున్నారు. త్వరోలోనే అధికార ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఈ వార్త తెలుసుకుంటున్న సినీ ప్రియులకు ఆ కాంబోపై ఆసక్తి ఏర్పడింది. ఇకపోతే రానా గతంలో 'నేనే రాజు నేనే మంత్రి' సినిమాను దర్శకుడు తేజతో చేశారు. పొలిటికల్ థ్రిల్లర్గా రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్గా నిలిచింది. రానా కెరీర్లో మంచి హిట్గా నిలిచింది. ఇప్పుడీ మల్టీస్టారర్ సినిమా కూడా గట్టి హిట్ను అందుకుంటే.. అటు తేజకు ఇటు రానాకు మంచి ప్లస్ అవుతుంది. ఇక రాజశేఖర్ విషయానికొస్తే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన నటన డైలాగ్లతో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. వయసుకు తగ్గ పాత్రలతో విభిన్న కథలు చేస్తూ ఆడియెన్స్ను మెప్పిస్తున్నారు. ఆ మధ్యలో 2019లో ఆయనకు కల్కి బిగ్గెస్ట్ హిట్గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అర్జున దెయ్యం శేఖర్ వంటి చిత్రాలతో మెప్పించారు. ఓ వెబ్సిరీస్లోనూ నటించారు.

## మెల్లగా "జైలర్" ఫస్ట్ సింగిల్ కి అదురుతున్న రెస్పాన్స్.!

కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న సాలిడ్ అండ్ గ్రాండ్ మల్టీ స్టారర్ చిత్రం "జైలర్". మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం నుంచి రీసెంట్ గానే మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ అందించిన ఫస్ట్ సింగిల్ కావాలయ్యా ని రిలీజ్ చేయగా దానికి ముందు మిక్స్డ్ రెస్పాన్స్ అయితే వచ్చింది. కానీ నెమ్మదిగా ఇందులో హుక్ స్టెప్ బాగా వైరల్ కావడంతో టోటల్ సాంగ్ ఇప్పుడు చార్ట్ బస్టర్ అయ్యింది. ఇక లేటెస్ట్ గా అయితే 30 మిలియన్ వ్యూస్ ని ఇది క్రాస్ చేసేసి దూసుకెళ్తుంది. మొత్తానికి అయితే ఈ సాంగ్ ఇపుడు ఓ స్లో పాయిజన్ లా ఎక్కుతుందని చెప్పాలి. ఇక ఈ చిత్రంని అయితే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ ఆగస్ట్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఇక ఈరోజు రెండో సాంగ్ పై అప్డేట్ రానుంది.




Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989